నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
శుక్రవారం 4 ఏప్రిల్ 2025 పేజీలు 8

## అభివృద్ధి చేసేది కూటమి ప్రభుత్వం మాత్రమే: ఇంటూరి




8 లో...

# లోకేష్ పర్యటన విజయవంతానికి కృతజ్ఞతలు

## ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించి, కనిగిరిని కనకపట్టణంగా రూపొందించేందుకు తాను నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ కనిగిరి నియోజకవర్గంలో చేపట్టిన పర్యటన విజయవంతమైన సందర్భంగా ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ, లోకేష్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో తొలిసారిగా ఏర్పాటు కానున్న రిలయన్స్ కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ భూమిపూజ కార్యక్రమానికి నారా లోకేష్ హాజరైనందుకు మాత్రమే కాకుండా, కనిగిరిని గుండెల్లో పెట్టుకుని అభివృద్ధి చేస్తానని ప్రకటించినందుకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ప్లాంట్ మాత్రమే కాకుండా మరో 50 బయో గ్యాస్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని రిలయన్స్ సంస్థ ప్రకటించడం కనిగిరికి లభించిన మరో గొప్ప అవకాశమని ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా రిలయన్స్ సంస్థకు కూడా ధన్యవాదాలు తెలిపారు. అలాగే, ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే మార్గాన్ని పూర్తి చేసి ఆగస్టు నెలలో ప్రారంభిస్తామని, గత పదేళ్లుగా ట్రిపుల్ ఐటీ ప్రకటనలకే పరిమితం చేశారు. కనిగిరిలో ట్రిపుల్ ఐటి కోసం తిరిగి కనిగిరికి వస్తానని లోకేష్ ఇచ్చిన హామీపై ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామన్న లోకేష్ ప్రకటనను స్వాగతిస్తూ, ఈ పర్యటనను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన అధికారులకు కూడా కృతజ్ఞతలు తెలిపారు. కేవలం 10 రోజుల వ్యవధిలోనే అన్ని ఏర్పాట్లను సమర్థవంతంగా పూర్తి చేసిన వారి కృషిని ఆయన ప్రశంసించారు. అటవీ ప్రాంతంలో జరిగిన బయో గ్యాస్ ప్లాంట్ భూమిపూజ కార్యక్రమానికి భారీ సంఖ్యలో హాజరైన టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, రైతులు, ప్రజలకు ఎమ్మెల్యే హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. కనిగిరి అభివృద్ధికి ఈ పర్యటన ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.







గురువారం ఢిల్లోలోని పార్లమెంట్ భవన్ కమిటీ హాలులో గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ సమావేశంలో పలు అంశాలపై సమీక్ష నిర్వహించిన గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, కమిటీ సభ్యులు, పలు శాఖల అధికారులు, ప్రతినిధులు.

# రుణ లబ్ధిదారులకు ఆర్థిక తోడ్పాటు అందించాలి

## జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా బ్యాంకర్లకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: బీసీ, ఈబీసీ, కాపు యాక్షన్ ప్లాన్ కింద బ్యాంకులకు కేటాయించిన లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేసి ఆయా వర్గాల ప్రజల అభ్యున్నతికి తమ వంతు ఆర్థిక తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా బ్యాంకర్లను కోరారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా బీసీ కార్పొరేషన్ అధికారులు, వివిధ బ్యాంకుల అధికారులతో సమావేశమై బిసి కార్పొరేషన్ ద్వారా బీసీ, రెడ్డి, క్షత్రియ, కమ్మ, ఈబిసి, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, కాపు వర్గాలకు స్వయం ఉపాధి పథకాల కింద మంజూరు చేసిన వివిధ యూనిట్స్ గ్రౌండింగ్ పురోగతిపై సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బిసి, రెడ్డి, క్షత్రియ, కమ్మ, ఈబిసి, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, కాపు వర్గాలకు స్వయం ఉపాధి పథకాల కింద 1,864 యూనిట్స్ మంజూరుకు సంబంధించిన దరఖాస్తులను జిల్లాలోని వివిధ బ్యాంకులకు పంపడం జరిగిందన్నారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు ఈ నెల 9 లోపు సుమారు వెయ్యి యూనిట్స్ గ్రౌండింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, బ్యాంకర్లను ఆదేశించారు. ఈ నెల 11వ తేదీన జరిగే మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి రోజున సంబంధిత లబ్దిదారులకు యూనిట్స్ మంజూరు ఉత్తర్వులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్, బిసి కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. బ్యాంకర్లు తమకు కేటాయించిన లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేసిన ఆయా పేద వర్గాల ప్రజల అభ్యున్నతికి తమ వంతు సహకారం అందించాలన్నారు. ప్రతి బ్యాంకుకు ఇచ్చిన లక్ష్యాల మేరకు పథకాలు మంజూరు చేసి, గ్రౌండింగ్ అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో బిసి కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు, ఎల్.డి.ఎం రమేష్, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.





# కనిగిరిలో వర్షం

కనిగిరి, మేజర్ న్యూస్: కనిగిరి పట్టణంలో గురువారం మధ్యాహ్నం ఒక్కసారిగా ఆకా శం మేఘా వృతమై ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. కొన్ని రోజులుగా ఎండలతో తీవ్ర ఇబ్బం దులు పడుతున్న పట్టణ ప్రజలు అకాల వర్షంతో ఉపశమనం పొందారు. పట్టణంలో కురిసిన కొద్దిపాటి వర్షానికి శివనగర్ కాలనీ, కపిల లాడ్జి సెంటర్, పలు ప్రాంతాలలో డ్రైనేజి నీరు రహదారి పైకి రావడంతో దుర్వాసనతో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు, దుకాణా దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. డ్రైనేజిపై అక్రమ కట్టడాలు నిర్మించడం, డ్రైనేజి క్లినింగ్ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో కొద్దిపాటి వర్షం కురిసినా మురుగునీరు రహదారులపై ప్రవహిస్తుందని స్థానికులు చెబుతున్నారు. డ్రైనేజి ఆక్రమణలు తొలగింపు కూడా సక్రమంగా చెయ్యడం లేదని విమర్శలు ఉన్నాయి. డ్రైనేజిపై ఉన్న ఆక్ర మణలు తొలగించి మురుగు నీరు రహదారులపై రాకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# కలెక్టర్‌కు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అభినందనలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: 'బంగారు బాల్యం' కార్యక్రమ నిర్వహణకు గాను ఢిల్లీలో స్కోచ్ అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాకు ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ అభినందనలు తెలియజేసింది. సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సంఘ సభ్యులు గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి అవార్డులు ఎన్నో అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వరకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, భూపాల్‌రెడ్డి, రజిత మానస పట్టణ అధ్యక్షులు మోటా శ్రీనివాసరావు, శ్రీకాంత్ రెడ్డి, గౌరీ, బాబురావు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.





## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని అర్హులైన 6 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన చెక్కులను బాపట్ల పట్టణం లోని ఎమ్మెల్యే నివాసంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అందజేశారు.అందుకున్న వారిలో మల్లెల సునీత, చెట్టుపల్లి వందనం, షేక్ కరీమునిసా, రాజు రాంబాబు రెడ్డి, చాపల వెంకాయమ్మ, కాట్రగడ్డ సూ ర్య ఉన్నారు.

## ఉచిత వైద్య పరీక్ష శిబిరం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని తీర ప్రాంత ప్రజలందరూ గుండెకు సంబంధించి ఉచిత వైద్య శిబిరానికి వచ్చి వైద్య పరీక్షలు సద్వినియోగ పరుచుకోవాలని జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా గురువారం మండలంలోని అముదాలపల్లి సచివాలయంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వారి సోదరుడు శివప్రసాద్ ఆదేశాల మేరకు ఏర్పాటుచేసిన విజయవాడ హెల్ప్ హాస్పటల్ వైద్యులు నిర్వహించిన ఉచిత వైద్య పరీక్ష శిబిరాన్ని సుబ్బయ్య ప్రారంభించి మాట్లాడారు. గుండెకు సంబంధించి ఖరీదైన గుండె స్కానింగ్ పరీక్షలు, ఈసీజీ, 2 డి ఈ సి హెచ్ ఓ (ఏకో), పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఎంజియే గ్రామ్ పరీక్ష చేసి ఉచితంగా వైద్యం అందిస్తారన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సంయోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్, సర్పంచ్ కృష్ణ, బీసీ సంక్షేమ సంఘ నాయకులు, టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## డా. బాబూజగ్జీవన్‌రామ్ జయంతి సభకు ఆహ్వానం

బాపట్ల, మేజర్‌న్యూస్: డా. బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి మహెూత్సవము పురస్కరించుకొని తేది.05.04.2025 న పి.జి.అర్.ఎస్ హాలు, కలెక్టరేట్ బాపట్ల నందు జ్యోతి ప్రజ్వలన, ప్రార్థన, డా.బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటమునకు పుష్పమాలంకరణ అనంతరము సభ నిర్వహించబడును. కావున, జిల్లాలోని రాజకీయ నాయకులు, అధికారులు, షెడ్యుల్డ్ కులముల నాయకులు, ఇతర ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు ఏప్రిల్ 5 న జరుగు డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి మహెూత్సవ సభకు విచ్చేసి జయప్రదం చేయవలసినదిగా కోరారు సాంఘిక సంక్షేమ శాఖ డిడి జె.రాజ దేబోరా.


## ఎస్పీని కలిసిన సెయింట్ ఆన్స్ కళాశాల యాజమాన్యం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి నీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించిన చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ డైరెక్టర్ వనమా రామకృష్ణ, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, ప్రిన్సిపల్ డాక్టర్ జగదీష్, ఫిజికల్ డైరెక్టర్ అన్నం శ్రీనివాసరావు. బాపట్ల జిల్లా పోలీస్ శాఖ కార్యక్రమ నిర్వహణకు ఎన్నో సందర్భాల్లో ఆతిథ్యం ఇస్తున్న సెయింట్ ఆన్స్ కళాశాల యాజమాన్యానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు ఎస్పి.

# స్మశానవాటికకు దారి చూపించండి: డాక్టర్ చార్వాక

బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల పట్టణం ఆనంద నగర్ లో దళితులకు గత 50 సంవత్సరాల క్రితం సూర్యలంక బైపాస్ పక్కన 35 సెంటు స్థలము స్మశాన వాటికకు మంజూరు చేయడం జరిగింది అప్పటినుండి ఆనంద నగర్ దళితులు దళిత క్రైస్తవులు సాంప్రదాయ బద్ధంగా పార్థివదేహాలను బాక్సో పెట్టుకొని ప్రభుత్వం ఇచ్చిన భూమిలో ఖననం చేసుకునేవారు ఇప్పుడు ఆనంద నగర్‌లో జనాభా పెరుగుదల వలన 130 కుటుంబాలు ఏర్పడ్డాయి స్మశాన భూమి సరిపోవడం లేదు మరి ముఖ్యంగా బైపాస్ నుంచి స్మశానంకు వెళ్లేందుకు మార్గం లేదు స్మశాన భూమిని చుట్టుపక్కల ఉన్నవారు ఆక్రమించుకోగా మిగిలిన కొద్దిపాటి భూమిలో శవాలను ఖననం చేసుకుంటున్నారు. అంటరానితన నిర్మూలన పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చార్వాక



కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శీలం రోజన్ బాబు, సీనియర్ దళిత నాయకులు కొరగంటి శ్యాము, ఆనంద నగరకు చెందిన లక్ష్మీ యేసు ప్రియ, పౌలు బాబు, దాసి నాగేశ్వరరావు, పాస్టర్ మోజెస్, పాస్టర్ ప్రసంగి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వాన్ని చాటుకున్న పోలేపల్లి జనార్ధన్

తర్లుపాడు, మేజర్‌న్యూస్: తర్లుపాడు హిందూ స్మశాన అభివృద్ధికి తర్లుపాడు మండల ప్రజల అవసరార్థం చనిపోయిన వ్యక్తులను భద్రపరిచే ఏసీ ఫ్రిజర్ బాక్స్,ను, తర్లుపాడు గ్రామ వాసి, వాసవి సత్ర సము దాయాల జాయింట్ సెక్రెటరీ పోలేపల్లి జనార్దన్ రావు వారి తల్లితండ్రులు కీ.శే పోలేపల్లి వెంకట రామయ్య, వీరి ధర్మపత్ని బాలమ్మ, జ్ఞాపకార్థం ఏర్పాటు చేశారు. ఆధునిక సౌకర్యాలు కల్గిన ఒక లక్ష రూపాయల విలువైన ఏసీ ఫ్రీజర్ బాక్సను హిందూ మహాప్రస్థానం అభివృద్ధి కర్త, ఉపాధ్యాయుడు కశ్శెట్టి జగన్‌కి అందించారు. పలువురు సేవాదాతృత్వం చాటుకున్న పోలేపల్లి జనార్ధన్ కు అభినందనలు తెలిపారు ఈ ఉచిత ఫ్రిజర్ సౌకర్యాన్ని ప్రతి ఒక్క హిందువులు వినియోగించు కోవాలని పిలుపు



నిచ్చారు. కావాల్సిన వారు సంప్రదించవలసిన వ్యక్తి:కశ్శెట్టి జగన్ బాబు 9885021929ఈ కార్యక్ర మం లో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జవ్వాజి విజయ భాస్కర్ రావు, నేరెళ్ల సాంబశివరావు, దొగిపర్తి మల్లికార్జున రావు, చినమనగొండ శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# ముస్లింలపై కుట్రలో భాగమే వక్ఫ్ సవరణ బిల్లు

రేపల్లె, మేజర్‌న్యూస్: నిన్నటి దినం భారతదేశానికి చీకటి రోజు బ్లాక్ డే అని వైయస్సార్ పార్టీ బాపట్ల జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులు నసిరున్నిసా బేగ్ అభివర్ణించారు. గురువారం వైఎస్ఆర్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ఈవూరి గణేష్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బిజెపి గద్దెనెక్కినప్పటి నుండి ఇప్పటివరకు ముస్లింలపై కక్షపూరితమైనటువంటి నల్ల చట్టాలను ప్రవేశపెట్టి ముస్లింల మనోభావాలను దెబ్బతీస్తున్నదని ఆరోపించారు .ఇప్పుడు అతి పెద్ద కుట్రకు తెర లేపిందని అందులో భాగమే వక్ఫ్ సవరణ చట్టం ఇది కేవలం సవరణ మాత్రమే కాదని యావత్ భారతదేశంలో ఉన్నటువంటి వక్ఫ్ ఆస్తులను వారి సానుభూతిపరులకు దారదత్తం చేయడం కోసం ఒక కుట్ర అని అన్నారు. రాజ్యాంగం లోని ఆర్టికల్ 14 ఆర్టికల్ 25, 26 ను అపహాస్యం చేస్తూ మతపరమైనటువంటి బిల్లులను ప్రవేశపెట్టి ఇతర మతాచారాలలో



వేరొకరి ప్రమేయాన్ని ప్రవేశపెట్టి మా ఆస్తులను దోచుకునే ప్రయత్నం ఈ సవరణ చట్టమని అన్నారు. ఈ వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగం పై దాడిగా పేర్కొన్నా రూ ఇక రాబోయే రోజుల్లో మా బిడ్డలకు బడు లు ఉండవు మాకు మసీదులు ఉండవు దర్గాలు ఉం డవు చచ్చిపోతే పాతి పెట్టడానికి స్మశానాలు కూడా ఉం డవని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వక్ఫ్ నల్ల చట్టాన్ని వెనక్కి తీసుకోకపోతే ప్రజా ఆగ్రహాన్ని రుచి చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లియాకత్ భాష, అబ్దుల్ కుద్దూస్, గౌస్, ఖాదర్ రఫీ, బాజీ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు: జడ్పిటిసి నర్రా

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: గత కొన్ని సంవత్సరాల నుండి అముదాలపల్లి గ్రామ ప్రజలకు త్రాగునీటి సమస్య ఉన్నప్పటికీ ఎన్ని ప్రభుత్వాలు మారినా వారి సమస్య సమస్యగానే మిగిలిపోయింది అని జడ్పిటిసిసభ్యులు నర్రా సుబ్బయ్య తెలిపారు. గురువారం అముదాలపల్లి గ్రామానికి సంబంధించి రాష్ట్ర రెవెన శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో గ్రామా ప్రజల త్రాగునీటి చెరువుకు చుట్టుపక్కల ఫెన్సింగ్ కీ వాల్స్ నిర్మాణానికి సుబ్బయ్య శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. అలాగే గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనం శిథిలవస్థకు చేరుకోగా వెంటనే ఆ భవనాన్ని తొలగించి విద్యార్థులు ఇబ్బంది పడకుండా వేసవికాలం సెలవుల ముగింపులోపే నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. మరియు నిజాంపట్నానికి,



అముదాలపల్లి పంచాయతీలో బాలవారిపాలెం మరియు కొమరువోలులో మొత్తం మూడు అంగన్వాడి నూతన భవనాలు మంజూరైనట్లు త్వరలోనే పనులు ప్రారంభించనునట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కృష్ణ, బీసీ సంక్షేమ సంఘం నాయకులు, టిడిపి నాయకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## మీ భూమి-మీ హక్కు రీసర్వే

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో గురువారం మీ భూమి-మీ హక్కు,మీ భూమికి-మీ పేరు ప్రతి భూమికి సరిహద్దులు ప్రతి భూమికి రికార్డులు అనే కార్యక్రమాన్ని భట్టిప్రోలు మండల ఇన్చార్జి తహసిల్దారు టి సుశీల నిర్వహించారు. భట్టిప్రోలు పంచాయతీ కార్యాలయం వద్ద నుండి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ యజమానుల సంతృప్తే ధ్యేయంగా భూముల రీసర్వే విధానాన్ని సమూలంగా మార్చివేసి, నూతన విధానంలో భూ సర్వే ని చేపట్టడం




జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డి టి.జి ప్రసన్న,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ తన్నీరు లీలా ఆనంద ఫణికుమార్,జె ఏ.శ్రీనివాస్,రాష్ట్ర టీ డి పి కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,వి ఆర్ వో కాళీకృష్ణ, పంచాయతీ కార్యదర్శి కోట శ్రీనివాసరావు,పంచాయతీ సిబ్బంది,ప్రజలు,రైతులు పాల్గొన్నారు.



## స్వామి వారి సప్తమ వార్షికోత్సవ వేడుక

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు గ్రామంలో శ్రీ కార్యసిద్ధి గణపతి స్వామివారి ప్రతిష్ఠ మహెూత్సవ సప్తమ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయని దేవస్థానం ధర్మకర్తలు షేక్ మీరా సాహెబ్, మస్తాన్‌బి దంపతులు తెలియజేశారు.ఉదయం స్వామివారికి అభిషేకాలు, అనం తరం గణపతిహెూమం జరిగింది.మామిళ్లపల్లి మృత్యుంజయ ప్రసాద్ ఆధ్వర్యంలో ఋత్వికులు పూర్ణ,సుబ్బారావు,వినయ్ పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.చెంచురంగారావు,సాంబశివరావు,అప్పారావు దంపతులు పూజాధి కార్యక్రమాలు,గణపతి హెూమం లో పాల్గొన్నారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.అనంతరం తీర్థప్రసాదాలు,అన్న ప్రసాదం వితరణ నిర్వహించారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం భీమవారిపాలెం త్రికోణం పార్క్ లో బండ్రెడ్డి రజని ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్ర పటానికి ఆయన వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి పిల్లలతో కలిసి ఘన నివాళి అర్పించారు. అతని యొక్క గొప్పతనం, ధైర్య సాహసాలు గురించి వివరించారు.

## శ్రీరామనవమికి సిద్ధమవుతున్న ఆలయాలు



కొల్లూరు, మేజర్‌న్యూస్: శ్రీరామనవమి పండగను పురస్కరించుకొని కొల్లూరు మండలంలోని రామ మందిరాల వద్ద చలువ పందిళ్ళు ఏర్పాటు చేస్తు న్నారు. ఈ నెల 6న నిర్వహించనున్న శ్రీరామనవమి పండగకు భక్తులు ఆలయాలకు వచ్చినప్పుడు ఇబ్బ ందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలను ఆయా మందిరాల కమిటీ సభ్యులు ఏర్పాటు చేస్తు న్నామన్నారు.

## లారీ బోల్తా, వాహనాల రాకపోకలకు అంతరాయం




వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వంతెనపై టిప్పర్ లారీ బోల్తా పడి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం జరిగిన సంఘటన గురువారం చంపాడు గ్రామం వద్ద చోటుచేసుకుంది.వివరాల ప్రకారం కొల్లూరు వైపు నుండి ఇసుకలోడుతో వస్తున్న టిప్పర్ లారీ చంపాడు కాలువ వద్ద పక్కనే ఆగి ఉన్న ట్రాక్టర్ను తెల్లవారుజాము మూడున్నర గంటల సమయంలో ఢీ కొట్టి, వంతెన పై రోడ్డుకు అడ్డంగా పడిపోయింది.లారీ వంతెన పై రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో దాదాపు నాలుగు గంటల పాటు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అధిక లోడుతో వస్తున్న టిప్పర్ లారీ,ఆగి ఉన్న ట్రాక్టర్లను ఢీ కొట్టింది.ఈప్రమాదంలో లారీ డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు క్రేన్ ల సాయంతో రోడ్డుకు అడ్డంగా పడిన లారీని పక్కకు తొలగించి వాహనాల రాకపోకలకు మార్గం కల్పిం చారు.దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ ఐ రవికృష్ణ తెలియజేశారు.




## ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు వస్త్రాలు పంపిణీ

కొరిశపాడు, మేజర్‌న్యూస్: నిరు పేదలు, నిరాశ్రయులను గుర్తించి వారికి తమ వంతు సహాయ సహకారాలు అందించటం మనందరి బాధ్యత అని తాసిల్దార్ జీవి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. గురువారం హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టిఐ మేదరమెట్ల బాపట్ల జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సమీకృత వ్యూహం(దిషా) మార్టూరు అవుట్ రిచ్ వర్కర్ కె. దుర్గా కుమార్తె కె. ఓ, సుకన్య సతీష్ చౌదరి మొదటి సంవత్సరపు వివాహపు వేడుక పురస్కరించుకుని నాగులుప్పలపాడు మండలాల్లోని హెచ్ఐవి ఎయిడ్స్ బాధిత నిరుపేద మహిళలకు నూతన వస్త్రాలు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ టిఐ మేదరమెట్ల ప్రోగ్రాం మేనేజర్ డి.సిహెచ్ కోటేశ్వరావు, ఎం.ఈ.ఏ టి. అనిల్ అద్దంకి, మార్టూరు, కొరిశపాడు, నాగులప్పలపాడు మండలాల హెల్ప్ ఔట్రిచ్ వర్కర్స్ కే. దుర్గా, ఎం. మల్లేశ్వరి, సామ్రాజ్యం, కృష్ణవేణి, టి. భవాని ఏ.ఎన్ ఎం. జె. రాద్దమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## అర్జున్‌రెడ్డి మృతదేహం లభ్యం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మార్చి 19వ తేదీన పాతపాడు గ్రామంలో కనిపించకుండా పోయిన అర్జున్‌రెడ్డి మృత దేహం లభ్యం అయ్యింది. తాలూకా సిఐ అజయ్ తన సిబ్బందితో పాడుపడిన బావిలో మృతదేహాన్ని గుర్తించారు. గురువారం ఉదయం రమేష్ రెడ్డిని అరెస్ట్ చేయగా రమేష్ రెడ్డి అర్జున్ రెడ్డిని ఏ విధంగా చంపినాడో తెలియజేశారు. దీనిలో భాగంగా 19వ తేదీ అర్జున్ రెడ్డిని మద్యం తాగడానికి అని ముస్లిం మన్యం పొలాల వైపు తీసుకుని వెళ్లి అక్కడ ఫుల్లుగా మద్యం తాగించి రాయితో తలపై కొట్టి చంపేయడం జరిగింది. ఆ తర్వాత అర్జున్ రెడ్డి భార్య సాయంతో అర్జున్ రెడ్డి డెడ్ బాడీని పక్కనే ఉన్న వరలబావిలో పడేశారు. దీనిపై కేసును మర్డర్ కేసుగా మార్చి నామ నిర్వహించి మృతుడు అర్జున్ రెడ్డి డెడ్ బాడీని వారి బంధువులకు అప్పగించారు. హత్య చేయడానికి ప్రోత్సహించిన, సహకరించి సాక్షాలను తారుమారు చేసిన అర్జున్ రెడ్డి భార్య సుశీలను కోసం టీంలను ఏర్పాటు చేసి ఆమె కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు సిఐ అజయ్ తెలియజేశారు.

# సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్‌పై దాడి



- కేసులో ఐదుగురు అరెస్ట్
- నిందితుల వివరాలు వెల్లడించిన డిఎస్పీ మొహమ్మద్ మొయిన్

చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని గవినివారి పాలెంలో ఓ ఇంటీ స్థలం హద్దుల విషయంలో ఇరుకుటుంబాల మధ్య నెలకొన్న వివాదం ఘర్షణకు దారి తీసింది. ఢిల్లీలో సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న నాగేశ్వరావు నానమ్మ రాములమ్మ ఇంటికి గవిని వారిపాలెంకు మార్చి 30వ తేదీన వచ్చాడు. అయితే రాములమ్మ నూతన ఇంటీని నిర్మించుకుంటూ కరెంటు వైర్లు లాగేందుకు ఓ కర్రను స్థలంలో ఏర్పచుకుంది. అయితే విధ్యుత్ వైర్ లాగేందుకు ఏర్పాటు చేసిన కర్ర తన స్థలం లోకి వచ్చిందని లక్ష్మి నారాయణ పికి వేయడంతో ఇరుకుటుంబాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. తన నానమ్మ స్థలంలో ఏర్పాటు చేసుకున్న కర్రను ఎందుకు తొలగించారని నాగేశ్వరావు చిదర బోయిన లక్ష్మి నారాయణను అడగటంతో లక్ష్మి నారాయణ కుటుంబసభ్యులతో కలిసి మార్చి 30వ తేదిన కత్తితో దాడికి పాల్పడ్డారని, ఘర్షణలో తీవ్రంగా రక్త గాయలైయిన నాగేశ్వరావును చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు మైరుగైన వైద్యం అందించడంతో ప్రాణాప్రాయం నుండి సురక్షితంగా బయటపడ్డారని, నాగేశ్వరావు ఫిర్యాదు మేర కు కేసు నమోదు చేసుకొని ఈపురుపాలెం పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టి గురువారం కావురివారిపాలెం జంక్షన్ వద్ద హత్యాయత్నం కు పాల్పడిన లక్ష్మీనారాయణ, వీరయ్య భరత్ సహా మరో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నామని, పారారిలో ఉన్న మరో వ్యక్తి కోసం గాలిస్తున్నట్లుగా పోలీసులు తెలిపారు. నిందితుల వివరాలను మీడియాకు డీఎస్పీ మొహమ్మద్ మొయిన్ వెల్లడించారు. నిందితులను కోర్టులో హాజరుపరచనున్నట్లుగా డీస్పీ తెలిపారు. ఈ కేసులో నిందితులను అరెస్టు చేయడంలో చాకచక్యంగా వ్యవహరించిన రూరల్ సిఐ శేషగిరిరావు, ఎస్ఐ చంద్రశేఖర్ సిబ్బంది డి.ఎస్.పి అభినందించారు.

# నూతన పాత బార్ అసోసియేషన్ అధ్యక్షులకు సన్మానం







బాపట్ల, మేజర్‌న్యూస్: న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తూ బార్ బెంచ్ ఐక్యతకు పని చేస్తానని బాపట్ల బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కంచర్ల అవినాష్ అన్నారు. బాపట్ల జిల్లా కోర్టు ప్రాంగణంలో పాత బార్ ఆసోసియేషన్ సభ్యులకు వీడ్కోలు కొత్త బార్ ఆసోసియేషన్ నేతలకు స్వాగతం పలుకుతూ బాపట్ల బార్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమాలు ఆయన పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా మాజీ అధ్యక్షుడు విన్నకోట సత్యప్రసాద్ మాట్లాడుతూ తాను ఇప్పటి వరకు నాలుగు సార్లు బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టానని గుర్తు చేశారు. నూతన బార్ ఆసోసియేషన్ ఏకగ్రీవంగా కార్యవర్గాన్ని ఎంపిక చేసుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు అవినాష్ మాట్లాడుతూ న్యాయవాదుల కోరికలు పరిష్కరించుకోవటానికి న్యాయమూర్తులు సహకరించాలని కోరారు. అనంతరం పాత అధ్యక్షుడు విన్నకోట సత్యప్రసాద్ ను పలువురు న్యాయవాదులు ఘనంగా సత్కరించారు నూతనంగా అధ్యక్షునిగా ఎన్నికైన కంచర్ల అవినాష్ ను న్యాయవాదులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లాలోని నాలుగు కోర్టులకు చెందిన న్యాయమూర్తులు, సీనియర్ న్యాయవాదులు నంబూరి నరసింహారావు ,పులిపాక రఘురాం, దుద్దుకూరి భాస్కరరావు, ఆర్ వెంకయ్య చౌదరి, నల్లమోతు సుబ్బారావు, గవిని శ్రీనివాసరావు, యలవల నరేష్, కల్లం హరినాద్ రెడ్డి, బీమా లీలా కృష్ణ, మంకెన సాంబశివరావు, రవిబాబు, కేశన శ్రీనివాసరావు, ఉసిరికాయల శ్రీనివాసరావు, రవీంద్ర, రామాంజనేయులు,శ్యామలాదేవి,మాధురి,దివ్య ,బండి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు: ఏవో పావని

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయాన్ని ఆచరిస్తే ఒకపక్క ఖర్చు తక్కువ మరొక పక్కా నాణ్యమైన అధిక దిగుబడులు లభిస్తాయని సంతనూతలపాడు మండల వ్యవసాయ అధికారిని పి.పావని కోరారు. సంతనూతలపాడులోని వెలుగు కార్యాలయంలో గురువారం ముగిసిన మైనంపాడు క్లస్టర్ వివోఏలు, ఎన్నుమురేటర్స్, గ్రామాల వ్యవసాయ సహాయకులు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జీవనోపాదుల ప్రణాళిక శిక్షణ తరగతుల కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మండల వెలుగు ఏపిఎం. టి. బాబురావు అధ్యక్షత వహించారు. దీనిపై రైతులను మరింతగా చైతన్య పరచాలని ఏవో. పావని పేర్కొన్నారు. అంతే కాకుండా అధికంగా ఎరువులు పురుగు మందులను వాడరాదు అన్నారు. సేంద్రియ ఎరువులను వాడాలన్నారు. తద్వారా ఆరోగ్య సంరక్షణ కలుగును అని తెలిపారు. జీవనోపాదుల ప్రణాళిక సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని మండల వెలుగు ఏపీఎం టి.బాబురావు కోరారు. ఎస్ హెచ్ జి సభ్యుల నుండి దీనికి సంబంధించి రుణ అవసరాల ప్రణాళికను కొత్త మొబైల్లో ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. వివో ఏ లు, ఎన్నుము రేటర్స్ ఈ సర్వేని పగడ్బందీగా నిర్వహించాలని ఏపీఎం.బాబురావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ రజిత, ప్రకృతి వ్యవసాయం మండల యూనిట్ ఇంచార్జ్ శేషమ్మ, సీఆర్పీలు నాగలక్ష్మి, రేణుక, ఏఈఓలు.సుబ్బారెడ్డి, వెంకట్రావు, సి సిలు. రామాంజనేయులు, చెంచులక్ష్మి, సిహెచ్.శ్రీనివాసులు, వి. శ్రీనివాసులు, మండల మహి ళా సమైక్య అధ్యక్షురాలు పి.మేరి మ్మ, సెక్రెటరీ కే. పద్మావతి, ఎన్నిమరేటర్స్, వివో ఏ లు, గ్రామాల వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికులకు జీతాలు ఇవ్వట్లేదు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల శ్రీ పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాలలో పారిశుద్ధ కార్మికులకు నాలుగు నెలల నుండి జీతాలు లేవని కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్నామని, అప్పులతో కుటుంబ పోషణ సాగిస్తున్నామని కొత్త అప్పులు పుట్టలేదని వాపోయారు ఆసుపత్రుల్లో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ కార్మికులు. గత వైసిపి ప్రభుత్వంలో హైదరాబాద్ కేంద్రం కార్యాలయంగా ఏర్పాటు చేసిన ఫస్ట్ ఆబ్జెక్ట్ ఏజెన్సీ ద్వారా పారిశుద్ధ విధుల పనులకు సిబ్బందిని నియమించుకొని 46 నెలలకు గాను 20 నెలలు మాత్రమే పిఎఫ్ అకౌంట్ లో వేసి మిగతాది శ్వాహ చేశారని ఆరోపించారు. ఏ నెలకు ఆ నెల ఏజెన్సీ మారుతుంది అని సర్ది చెబుతూ మా చేత పనులు చేపించుకుంటున్నారే తప్ప జీతాలు ఇవ్వట్లేదని వారి బాధను నేటి దిన పత్రిక సూర్యతో పంచుకున్నారు. దీనిపై అధికారులు స్పందించి కార్మికులకు ఆర్థిక సాయం గా వారి చేసిన పనికి జీతాలు విడుదల చేయాలని కోరారు.

# అసంఘటిత రంగ కార్మికులకు ఉచిత ప్రమాద భీమా: ఎండిఓ

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: అసంఘటిత రంగ కార్మికులకు ఉచిత భీమా సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తున్నదని భట్టిప్రోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్ వెంకటరమణ గురువారం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ-శ్రమ కార్యక్రమం ద్వారా ప్రమాద బీమా ఉచిత సభ్యత్వ నమోదును చేయించు కొనాలని తెలిపారు.60 సంవత్సరాల లోపు వయసు ఉన్న కార్మికులు పేర్లు నమోదు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పిస్తున్నదన్నారు.భవన నిర్మాణ కార్మికులు అందరూ రూ 100 ల రుసుము చెల్లించి భీమా నమోదు చేసుకోవాలని తెలిపారు.సహజ మరణానికి



రూ 1 లక్ష 20 వేలు,ప్రమాద మరణానికి రూ 10 లక్షల 20 వేలు,ప్రమాదంలో శాశ్వత అంగవైకల్యం కలిగిన వారికి రూ 5 లక్షలు,పాక్షిక అంగవైకల్యం కలిగిన వారికి రూ 2 లక్షలు,వివాహానికి రూ 20 వేలు,భార్య లేదా కుమార్తె ప్రసవానికి రూ 20 వేల చొప్పున రెండు కాన్పులకు రూ 40 వేలు ప్రభుత్వం భీమా కల్పిస్తున్నదన్నారు. వ్యవసాయ కూలీలు,వలస కార్మికులు,రిక్షా కార్మికులు,ఇండ్లలో పనిచేసే కార్మికులు,మత్స్యకారులు, అంగన్వాడి,ఆశా వర్కర్లు,ఉపాధి హామీ కూలీలు,చిరు వ్యాపారులు, తోపుడుబండ్ల వ్యాపారులు,డ్వాక్రా సంఘ సభ్యులు,ఈపీఎఫ్ సభ్యత్వం లేని వారు ఆదాయం పన్ను పరిధిలోనికి రాని వారంతా ఈ అవకాశానికి అర్హులవుతారని ఎండిఓ తెలిపారు.ఏప్రిల్ ఏప్రిల్ 4వ తేదీ నుండి దరఖాస్తులు చేసుకోవచ్చని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.



## 404 తాబేలు పిల్లలను సముద్రంలోకి వదిలిన ఎమ్మెల్యే కొండయ్య

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని అక్కయపాలెం పంచాయితీ రామాపురం గ్రామ సముద్ర తీరము నందు ఆంధ్ర ప్రదేశ్ అటవీ శాఖ, ట్రీ ఫౌండేషన్ ఐటిసి బంగారు భవిష్యత్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన సముద్ర తాబేళ్ల రక్షణ కేంద్రం నుండి 404 తాబేళ్ల పిల్లలను చీరాల నియోజాక వర్గ ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య చేతుల మీదుగా సముద్రంలోనికి సురక్షితంగా వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ ఆలివ్ రీడ్లి సముద్రపు తాబేళ్లు అంతరించే దశలో ఉండగా అటవీ శాఖ, ట్రీ ఫౌండేషన్ (ఐటీసి) సంరక్షించడం గొప్ప విషయం అన్నారు. తాబేళ్ల పిల్లలను వదలడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి ఎల్.భీమయ్య మాట్లాడుతూ చీరాల నియోజక వర్గ పరిధిలో రామచంద్ర పురం, పొట్టి సుబ్బయ్య పాలెం, రామాపురం గ్రామాలలో తాబేళ్లను పెంచే కేంద్రాలు ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల సమన్వయ కర్త శవనం చంద్రా రెడ్డి, ఐటీసీ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ సూరజ్ ప్రధాన మాజీ సర్పంచ్ జంగిలి రాములు, రామాపురం గ్రామ కాపులు, సున్నపు సుబ్బారావు, మహిళా అధ్యక్షురాలు రజనీ, జనసేన ఆర్‌కె నాయుడు, పొట్టి సుబ్బయ్య పాలెం, రామాపురం, రామచంద్ర పురం సముద్ర తాబేళ్ల రక్షణ దళ సభ్యులు జాలయ్య, వెంకటేష్, జయ రామ్, లక్ష్మయ్య, నాగరాజు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సారస్వత నికేతనం సందర్శించిన ఎమ్మెల్సీ మాధవ్



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేట పాలెం గ్రామం నుండి శ్రీకాకుళం జిల్లాకు వలస వెళ్లినటువంటి తన కుటుంబ సభ్యులు చలపతిరావు మనుమడు మాజీ శాసన మండలి సభ్యుడు రాష్ట్ర బిజెపి నాయకులు అయిన పివిఎన్ మాధవ్ గురువారం వేటపాలెం రావడం జరిగినది. ఈ సందర్భంగా వేటపాలెం చీరాల నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు స్వాగతం పలికారు. తదుపరి వేటపాలెంలో శతాబ్ది కాలంనాటి సారస్వత నికేతనం లైబ్రరీనకు ఆహ్వానించి వారికి చూపించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా బీజేపీ నాయకులు ప్రత్తి వెంకట సుబ్బారావు ద్వారా తన పూర్వీకుల జ్ఞాపకాలను, పోకల వంశస్థులు స్థితిగతులను తెలుసుకొని, ఈ ప్రాంతంలో వంద సంవత్సరాలు పైబడిన సేవా సంస్థలు, విద్యాభివృద్ధి సంస్థలు, వైద్య సంస్థలు ఉండటం అనేది చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులను తీసుకొని వచ్చి, మహాత్మ గాంధీ వదిలిపెట్టిన చేతి కర్రను, స్వాతంత్ర్య ఉద్యమ కాలంనాటి వార్తాపత్రికలను, తాలపత్ర గ్రంథములను చూసి ఆనందపడినారు. రాష్ట్ర బిజెపి, జిల్లా భారతీయ జనతా పార్టీ నాయకులు మాధవ్‌ని ఈ సందర్భంగా సత్కరించడం జరిగింది. రాష్ట్ర భారతీయ జనతా పార్టీ జాతీయ కమిటీ మెంబర్ బండారుపల్లి హేమంత్ కుమార్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు ముప్పల వెంకటరమణరావు, జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు, వేటపాలెం నాయకులు వడపర్తి రామకృష్ణ, శరత్ బాబు, బదరి, పూర్ణచంద్రరావు, సారస్వత నికేతన్ ట్రస్ట్ మెంబర్, చంద్రమోహన్, లైబ్రేరియన్ శ్రీవల్లి, శాంతా రావు, చుండూరి సతీష్, తిలక్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ దామోదర్‌కు వేంకటేశ్వరస్వామి చిత్రపటం బహుకరణ



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ స్టేషన్‌ను పరిశీలించడానికి విచ్చేసిన ప్రకాశం జిల్లా ఎస్పి దామోదర్‌కి హనుమం తుని పాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరు పతిరెడ్డి శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో హనుమం తునిపాడు ఎంపీటీసీ సభ్యులు ఉడు ముల సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, మండల కార్యదర్శి చీకటి వెంకటసుబ్బయ్య, ఎస్సీ యువ నాయకులు కత్తి తిరిపాలు, ఎస్సై కె.మాధవరావు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మించి అవస్థలు తీరుస్తా: ఎమ్మెల్యే ఉగ్ర



పామూరు, మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రచారంలో మీకు మాట ఇచ్చా ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే నా లక్ష్యం. వర్షం కురిస్తే మీ గ్రామాలకు వెళ్లాలంటే వెళ్లలేని పరిస్థితి. ప్రత్యక్షంగా చూసా త్వరలో పనులను ప్రారంభించేలా కృషి చేస్తా అని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం కనిగిరి అమరావతి గ్రౌండ్‌లోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని రేణిమడుగు, కంబాలదిన్నె గ్రామాల టిడిపి నాయకులు కలిశారు. కంబాలదిన్నె నుంచి రేణిమడుగు, రాజాసాహెబ్ పేట గ్రామాల రోడ్లు మంజూరైన నాటి పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించాలని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఆగిపోయిందని వెంటనే పనులు ప్రారంభించి రహదారులకు రాకపోకల పూర్తిస్థాయిలో జరిగేలా కృషి చేయాలని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డిని టిడిపి నేతలు కోరారు. త్వరలో పనులు ప్రారంభించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యాక్రమంలో టిడిపి కంబాలదిన్నే గ్రామపార్టీ అద్యుక్షుడు మన్నం రమణయ్య, కంబాలదీన్నే యూనిట్ ఇంచార్జి గోళ్ళ వీరబాబు రేణిమడుగు మాజీ సింగిల్ విండో అద్యుక్షుడు గద్దె గంగయ్య చౌదరి, రేణిమడుగు నీటి సంఘము అద్యుక్షుడు గద్దెమోహన్, టిడిపి రేణిమడుగు బూత్ ఇంచార్జి కమ్మ బాలకృష్ణ గద్దె వెంకటేశ్వర్లు, కమ్మ మాల్యాద్రి, కొండలరావు, మాధవ,నాని,మహేష్, హాజరత్, తలపనేని మాలకొండయ్య, కొండలరావు, శివ, హరి, మణికంఠ, సుబ్బరాయుడు, రమేష్, యాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వడగాల్పులు, నీటి ఎద్దడి నివారణకు కలెక్టర్ కీలక ఆదేశాలు



బాపట్ల, మేజర్‌న్యూస్: వేసవి కాలంలో ప్రజలు వడగాల్పులకు, త్రాగునీటికి ఇబ్బంది పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ మాసం నుండి జూన్ మాసం వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని, వడ గాల్పులు ఎక్కువగా ఉంటాయని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. ప్రజల కొరకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. చలివేంద్రా లలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. ఉపాధి హామీ పనులు జరిగే చోట పనులను ఎండ రాకముందు, ఎండ తీవ్ర తగ్గిన తర్వాత మొదలు పెట్టాలన్నారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు పనులకు విరామం ఇవ్వాలన్నారు. అత్యవసరమైన పరిస్థితిలో పనిచేయవలసి వస్తే అక్కడ వారిని మంచి నీళ్లు, ఎలక్ట్రో నీళ్లు, పండ్ల రసాలు తీసుకోవాలన్నారు. వడదెబ్బ తగిలినప్పుడు వారిని వేడి ప్రదేశం నుండి చల్లని ప్రదేశానికి తీసుకు వెళ్లాలన్నారు. ఒళ్ళు వెచ్చ బడినట్లైతే చల్లని తడి గుడ్డతో ఒళ్ళు తుడ వాలన్నారు. చల్లని నీటిని తీసుకోవాలని తెలిపారు. వెచ్చదనం తగ్గన పరిస్థితుల్లో వారిని వెంటనే 108,104 లో ఆసు పత్రికి తరలించాలని అన్నారు. వడదెబ్బ కారణంగా మరణాలు జరగకుండా చూసు కోవాలని, ఎండా కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పత్రి కలు, కరపత్రాలు, దేవాలయాలు, మసీదులు, చర్చిలలో ఉండే మైకుల ద్వారా ప్రజలకు అవగాహన కలిగే విధంగా ప్రచారం చేయాలని వైద్య శాఖ అధికా రులకు తెలిపారు. ఆశా వర్కర్లు ఒంటరి వృద్ధ మహి ళల ఆరోగ్య పరిస్థితు లను ప్రతిరోజు పర్యవేక్షించే విధంగా చర్యలు తీసు కోవాలని అధికారులను ఆదే శించారు. డయేరియా వ్యాధి సోకకుండా అన్ని జాగ్రత్త తీసుకోవాలని అన్నారు. సచివాలయ పరిధిలో త్రాగు నీటిని అన్ని రకాల పరీక్షలు చేయడానికి సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇవ్వడమైనదని తెలిపారు. దోమల ద్వారా మలేరియా వ్యాధి సోకకుండా నీళ్లు నిల్వ ఉన్న ప్రదేశాలను గమనించి నీళ్లు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి డి గంగాధర్ గౌడ్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఇ అనంతరాజు, బాపట్ల మున్సిపల్ కమీషనర్ రఘునాథ్ రెడ్డి,బాపట్ల డిఎల్ డివో విజ యలక్ష్మి, వీక్షణ సమావేశం ద్వారా మున్సిపల్ కమిష నర్లు, అన్ని మండలాల ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి: ఎస్పీ దామోదర్





కనిగిరి, మేజర్‌న్యూస్: సాధారణ తనిఖీల్లో భాగంగా కనిగిరి డీఎస్పీ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ పరిసరాలు, పోలీస్ క్వార్టర్స్, పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, పోక్సో కేసులు, ఎన్‌డిపిఓ ప్రత్యేక కేసుల కు సంబంధించి ధర్యాప్తుకు డిఎస్పీ పలు సూచనలు తెలియచేశారు. ప్రజా ఫిర్యాదుల పిటీషన్లు, డిసిర్బి, డిపిఓకు సంబంధించిన రిప్లయ్స్‌ను త్వరితగతిన పంపించాలని ఆదేశించారు. సబ్ డివిజన్ పరిధిలో నెలకొన్న పరిస్థితులు, శాంతి భద్రతల అంశాలపై కనిగిరి డిఎస్పీతో క్షుణ్ణంగా చర్చించారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణలో కఠినంగా వ్యవహరిం చాలని ఎస్పీ ఆదేశించారు. సబ్ డివిజన్ ఆఫీసులో పనిచేస్తున్న సిబ్బంది ఏఏ విధులు నిర్వర్తిస్తున్నారో ఆరా తీశారు. విధి నిర్వహణలో వారు ఏవైనా సమ స్యలు ఎదుర్కొంటున్నా వెంటనే తన దృష్టికి తీసు కురా వాలని ఎస్పీ తెలియజేశారు. అనంతరం కనిగిరి సర్కిల్ కార్యాలయం, కనిగిరి, హనుమంతునిపాడు పోలీస్ స్టేషన్‌లను జిల్లా ఎస్పీ సందర్శించారు. పోలీస్ స్టేషన్ల, పరిసర ప్రాంతాలను, పోలీస్ స్టేషన్‌ల నిర్వహిస్తున్న విధానాన్ని పరిశీలిం చారు. జిల్లా ఎస్పీ మహిళా పోలీస్‌లతో మాట్లాడుతూ వారి పరిధిలో ఉన్న ప్రజలతో నిత్యం మమేకం అవుతూ, వారి సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కరణలో తమ వంతు పాత్ర పోషించాలని పేర్కొ న్నారు. సైబర్ నేరాలు, గుడ్ టచ్ బ్యాట్ టచ్, రోడ్డు భద్రత నియమాలు, క్రికెట్ బెట్టింగ్, శక్తి యాప్, మాదక ద్రవ్యాలపై ప్రజలకు, విద్యార్థులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని సూచిం చారు. కనిగిరిలోని శ్రీ షిరిడి సాయిబాబా, శ్రీ వెంకటే శ్వర స్వామి దేవస్థానము జిల్లా ఎస్పీ ముందుగా సంద ర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొ న్నారు. నూతనంగా నిర్మిస్తున్న హనుమం తునిపాడు పోలీస్ స్టేషన్ ను ఎస్పీ సందర్శించి, ఇప్పటివరకు పూర్తి అయినా పనులను పరిశీలించి మిగిలిన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని అధికా రులకు సూచించారు. పోలీస్ స్టేషన్ నిర్మాణానికి సంబంధించిన ప్లానింగ్ ను పరిశీలించి, పోలీస్ స్టేషన్ నమూనాలో అవసరం మేరకు చేయవ లసిన మార్పులను గురించి ఎస్పీ తెలియజేశారు. కనిగిరిలో అంజుమన్ కమిటీ సభ్యులు, గ్రానైట్ క్వారీ సభ్యులు కనిగిరిలో నేరాల నియంత్రణకు సిసి కెమెరాలు, డ్రోన్ కెమెరాను అందచేశారు. జిల్లా ఎస్పీ వెంట కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఎస్‌బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, కనిగిరి సీఐ ఖాజావలి, కనిగిరి ఎస్సై శ్రీరామ్, హెచ్.ఎమ్.పాడు ఎస్సై మాధవరావు, సిబ్బంది ఉన్నారు.

# ప్రజల సహకారంతో దొంగతనాలకు చెక్: ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: తాత్కాలికంగా ఇంటికి తాళాలు వేసి విహార యాత్రలు, తీర్థయాత్రలకు ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు స్థానిక పోలీస్ స్టేషన్ లలో సమాచారం ఇచ్చి వెళ్లాలని ఎస్పీ తుషార్ డూడి జిల్లా ప్రజలకు తెలిపారు. వేసవి సెలవులను ఆస రాగా చేసుకొని తాళం వేసిన ఇళ్లలో జరిగే దొంగత నాలను అరికట్టేందుకు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని గురువారం ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో ఇంటికి తాళాలు వేసి విహార యాత్రలు, తీర్థయా త్రలకు వెళ్లేవారు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు. సమాచారం ఇవ్వడం వల్ల ఆ ఇంటిపై నిరంతర పోలీస్ నిఘాను ఉంచ డానికి అవకాశం ఉంటుందన్నారు. ఆ ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తూ నిఘాను పటిష్టం చేస్తామన్నారు. దొంగలు తాళం వేసి ఉన్న ఇళ్లను ఎంచుకుని ఎక్కువగా దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. విహారయాత్రలకు వెళ్లేవారు ఇంటికి తాళం వేసి వెళ్ళేటప్పుడు ఇంటిలో ఉన్న విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో (లేదా) ఇతర సురక్షితమైన ప్రదేశంలో భద్రపరు చుకోవాలని సూచించారు. ఇంటిని గమనిస్తూ ఉండాలని పొరుగువారికి తెలపాలన్నారు. ఎప్పటిక ప్పుడు వారికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకుంటూ ఉండాలన్నారు. వీలైనంత వరకు ఇంటి చుట్టూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీ కెమెరాల ఫుటేజ్ ను సెల్ ఫోన్ లలో చూసుకునే విధంగా అనుసంధానం చేసుకోవాలన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా ఇంటి పరిసరాలలో సంచరి స్తుంటే స్థానిక పోలీసులకు సమాచారం అందిస్తే వారిని అదుపులోకి తీసుకొని విచారించే అవకాశం ఉంటుందన్నారు. మొబైల్ సెక్యూరిటీ చెక్డ్ డివైస్ ద్వారా వారి వేలిముద్రలు స్కాన్ చేయాలన్నారు. రాత్రిపూట గస్తీ తిరిగే సిబ్బంది పోలీస్ సైరన్ వేసుకుంటూ తిరగాలన్నారు. అనుమానాస్పదంగా ఉన్న ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేసి విచారించాలన్నారు. అనుమానితులు ఎక్కడైనా నేరం చేసినట్లు దానిలో వస్తే వారిని అదుపులోకి తీసుకొని విచారించాలన్నారు. తద్వారా నేరస్తులను సులువుగా గుర్తించవచ్చునని, అప్పుడే దొంగతనాలను నివారించగలుగుతామని ఎస్పీ పోలీస్ అధికారులకు తెలిపారు.

## నేడు గొట్టిపాటి లక్ష్మి పర్యటన



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి శుక్రవారం నియోజక వర్గంలో పర్యటించనున్నారు. 9గంటలకి ముండ్లమూరు మండలం, ఉల్లగల్లు గ్రామంలో పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవం చేస్తారు. 10గంటలకి ముండ్లమూరు మండలం, పసుపుగల్లు గ్రామంలో కందుల కొనుగోలు సెంటర్ ప్రారంభిస్తారు. 10.30కి దర్శి పట్టణం, అద్దంకి రోడ్‌లోని సిఐ ఆఫీస్ వద్ద దర్శి నగర పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభిస్తారు. 11గంటలకి దర్శి పట్టణం, పొదిలి రోడ్‌లోని పీజీన్ కాంప్లెక్స్ వద్ద దర్శి నగర పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభిస్తారు. 11గంటల నుండి 3గంటల వరకు దర్శిలోని ఆమె నివాసం వద్ద కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. అనంతరం దర్శి పట్టణంలో దాదాపు 2కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభోత్సవం చేస్తారు. 4గంటలకి అద్దంకి రోడ్‌లోని పవర్ స్టేషన్ పక్కన సీసీ రోడ్లు ప్రారంభోత్సవం చేస్తారు. 4.30కి పుట్టబజ్‌లో 12వ వార్డ్‌లో సీసీ రోడ్ ప్రారంభోత్సవం చేస్తారు. 5గంటలకి శివరాజ్ నగర్‌లో డ్రైన్స్ ప్రారంభోత్సవం చేస్తారు. 6గంటలకి దర్శి మండలం, శేషంవారిపాలెంలో శుభ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

## ఏపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ స్వర్ణ గీతకు శుభాకాంక్షలు తెలిపిన యాసిన్



పొదిలి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ మెంబర్ గా ప్రమాణస్వీకారం చేసిన డాక్టర్ స్వర్ణ గీతను గురువారం స్థానిక ఆమె నివాసంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ పార్లమెంట్ అధికార ప్రతినిధి షేక్ యాసిన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి, శుభాకాంక్షలు తెలియజేశారు.భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు.

### స్కోచ్ అవార్డు అందుకున్న కలెక్టర్‌కు
# ఎంఎస్‌పిఎస్ అభినందనలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : బంగారు బాల్యం లక్ష్యంగా ప్రకాశం జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా బాలల వెట్టి చాకిరి విముక్తి, బాల్య వివాహాలు నిరోధం, 18 ఏళ్ల లోపు పిల్లల సమగ్ర ఎదుగుదలే లక్ష్యంగా పనిచేసిన జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సేవలకి గాను ఢిల్లీలో ప్రతిష్ఠాత్మక స్కోచ్ అవార్డును పొందారు. ఆ అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ అన్సారియాను గురువారం ఒంగోలు ప్రకాశం భవనంలోని కలెక్టర్ కార్యాలయంలో మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ ఆధ్వర్యంలో కలెక్టర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ప్రజా సమస్యలను పరిష్కరించటంతో పాటుగా, బంగారు బాల్యంపై ఒక రూపకల్పన చేసి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి దానిలో ప్రకాశం జిల్లాలోనే బాలల సంరక్షణకు పెద్దపీట వేసిన కలెక్టర్‌కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పిఎస్ ప్రతినిధులు కొలకలూరి విజయ్ కుమార్, పత్రా బంగారం, రావినూతల జయ కుమార్, మంద సుధాకర్, వంశీ, జేమ్స్, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్‌కు బిళ్లా చెన్నయ్య అభినందనలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో 'బంగారు బాల్యం' ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి ఢిల్లీలో స్కోచ్ అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాను మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిళ్లా చెన్నయ్య అభినందించారు. గురువారం ప్రకాశం భవనంలో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. భవిష్యత్తుతో ఇలాంటి అవార్డులు ఎన్నో అందుకోవాలని ఆకాంక్షించారు.

# మౌలిక వసతుల కల్పనపై అధికారులు, పాలకులు నిర్లక్ష్యం విడనాడాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి**

**ఖాళీ బిందెలతో నిరసన ర్యాలీ**
**మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా**



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు, పాలకులు నిర్లక్ష్యం విడనాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి డిమాండ్ చేశారు. సిపిఎం కనిగిరి పట్టణ కార్యదర్శి పి.సి.కేశవరావు అధ్యక్షతన సిపిఎం శ్రేణులు, పట్టణ ప్రజలు, మహిళలు ఖాళీ బిందెలతో గురువారం పట్టణంలో నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ధర్నాను ఉద్దేశించి కొండారెడ్డి మాట్లాడుతూ నీటి సమస్యతో, ఇంటి స్థలాల సమస్య, మౌలిక వసతుల కొరతతో 20 వార్డులలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. శివారు ప్రాంతాల్లో మరి ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని, టిడ్కో గృహాలను పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని లబ్ధిదారులకు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ డానియల్ జోసెఫ్‌కు వినతి పత్రాలను అందజేశారు. తమ పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని, మిగిలిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పంపించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్కే బషీర, ప్రసన్న, నరేంద్ర, పిచ్చయ్య, ఏడుకొండలు, ఆదిలక్ష్మి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్‌గాంధీ విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన



ఒంగోలు, మేజర్‌న్యూస్: మార్చి 29వ తారీకు ఒంగోలు పట్టణంలోని క్లౌపేట వద్ద ఉన్న మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగించిన నేపథ్యంలో మళ్లీ ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు మున్సిపల్ యంత్రాంగం సన్నాహాలు మొదలు పెట్టారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావుతో కలిసి నగర కాంగ్రెస్ అధ్యక్షురాలు నాగలక్ష్మి క్లౌపేటలో విగ్రహం ఏర్పాటు చేయుటకు స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు తురకపల్లి నాగలక్ష్మి, రాష్ట్ర అసంఘటిత కార్మికుల, ఉద్యోగుల కాంగ్రెస్ చైర్మన్ కైపు వెంకటకృష్ణారెడ్డి, సంతనూతలపాడు నియోజకవర్గ కోఆర్డినేటర్ పాలపర్తి విజేష్ రాజ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మన్నం ప్రసన్నరాజు, నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దాసరి సతీష్, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు సుధీర్ వర్మ, శ్రీను, రసూల్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



ఒంగోలు, మేజర్‌న్యూస్ :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతిని పురస్కరించుకొని గురువారం మంగమూరు రోడ్డు మర్రిచెట్టు దగ్గర యంఆర్‌సీసీ మైదానంలో భీమ్ సేవా సమితి, భీమ్ ప్రగతి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన అంబేద్కర్ ట్రోఫీ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను రవికుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్‌పి శ్రీనివాస రావు పాల్గొని క్రీడలు అనేవి కుల మతాల మధ్య ఉన్న అంతర్యాలను తగ్గించి ప్రజలను ఏకతాటిపైకి తీసుకొని వచ్చి సమానత్వాన్ని పెంపొందించేందుకు దోహద పడతాయి అని ఆయన తెలియజేశారు. మొదటి బహుమతి రూ 30 వేలు, ద్వితీయ బహుమతి రూ 20 వేలు, తృతీయ బహుమతి రూ.10వేలుగా నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు భీమ్ సేవ సమితి దాసరి కోటేశ్వరరావు, భీమ్ ప్రగతి ఫౌండేషన్ వ్యవస్థాపకులు యం. ఆదినారాయణ, నిర్వాహక కమిటీ సభ్యులు పి. శ్రీనివాసులు, ఎస్. కృపారావు ఆర్. వల్లూరయ్య, విసికె పార్టీ జిల్లా నాయకులు అంగలకుర్తి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబవుతున్న నాగులమీరస్వామి దర్గా



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గండ్లపల్లి గ్రామంలో నాగూర్ మీరా స్వామి దర్గా ప్రతి ఏడాది గుడి నిర్వాహకులు కొరివిపాటి మౌలాలి ప్రతి సంవత్సరం ఉత్సవాలను ఘనంగా నిర్వహించటం ఆనవాయితీగా వస్తుంది. ఈ సంవత్సరం కూడా రేపు శుక్రవారం ఉదయం ఐదున్నరకు దర్గాలో ప్రత్యేక ఆరాధన కార్యక్రమాలతో మొదలవుతాయి. అనంతరం నాగూర్ మీరా స్వామి జండాలు గ్రామం మొత్తం ఉత్సవాలతో వీధి వీధిన ఘనంగా తిరుగుతాయి అనంతరం రాత్రికి అన్నదాన కార్యక్రమంతో ఈ తిరుణాల సంబరం ముగియనున్నది. ఈ సంవత్సరము కసునూరి ఆదామ్మి స్వామి వారికి స్టీల్ గేట్లను నిర్మించారు. రాయల పద్మ భర్త రాయల దస్తగిరి దంపతులు ప్రతి ఏడాది ఈ ఉత్సవాలకు భారీ స్థాయిలో సహాయ సహకారాలు అందించడంతోపాటు ఈ సంవత్సరం నీటి బోరును వేయించారు. సహాయ సహకారాలు అందించిన వారికి ప్రత్యేకించి గుడి కమిటీ తరఫున ధన్యవాదాలు తెలియచేశారు. మండలంలో భక్తులు అందరూ వచ్చి స్వామివారిని దర్శించుకుని ఈ ఉత్సవాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## పోషక విలువలు పెంచేందుకే ఫోర్ట్ ఫైడ్ రైస్: రంగారావు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : విద్యార్థుల్లో పోషక విలువలు పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం పోర్ట్ ఫైడ్ రైస్‌ను మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు అందిస్తున్నదని టి. రంగారావు తెలిపారు. గురువారం కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం అమలు తీరును పరిశీలించారు. ఫోర్టిఫైడ్ రైస్‌ను, మెనూ విద్యార్థుల పోషక విలువలు పెంచుటకు ఏర్పాటు చేశారని విద్యార్థులు అందరిని తల్లిదండ్రులను కూడా ప్రోత్సహించి అందరూ మధ్యాహ్న భోజనం తినే విధంగా చూడాలని సూచించారు. ఫోర్టిఫైడ్ బియ్యంని కడిగి వండే విధానాన్ని గురించి కుకింగ్ ఆయాలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిని - 2 పద్మావతి, ప్రధానోపాధ్యాయురాలు ఎం. శ్రీదేవి తో కలిసి భోజనం చేయడం కూడా జరిగింది. భోజనం చాలా రుచిగా ఉందని సంతృప్తిని తెలియజేశారు.

## చలివేంద్రం ప్రారంభం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి పోస్ట్ మాస్టర్ కాలె రామారావు స్థానిక పోస్ట్ ఆఫీస్ నందు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం బీసీ నాయకులు మర్రి లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్పీ దొంతు సత్యనారాయణ, మాజీ చేనేత సొసైటీ అధ్యక్షులు అవ్వారి ఆదినారాయణ, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.



## రాయల్ స్టేఇన్ గెస్ట్‌హౌస్ ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్యే కదిరి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలానికి చెందిన ప్రముఖ నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త శ్రీరామ్ శ్రీనివాసులు గురువారం హైదరాబాద్ పటాన్ చెరువు ప్రాంతంలో నూతనంగా రాయల్ స్టేఇన్ గెస్ట్ హౌస్ ప్రారంభంలో మాజీ ఎమ్మెల్యే కదిరిబాబురావు పాల్గొన్నారు.ఈసందర్భంగా జరిగిన పూజాకార్యక్రమంలో కదిరిబాబురావు, కె.వి.ప్రకాశ రావు పాల్గొని గెస్ట్ హౌస్ నిర్వాహకులు శ్రీరామ్ శ్రీని వాసులును వ్యాపారాభివృద్ధి చెందాలని ఆశీర్వదించి కష్టమర్లకు వసతులు కల్పించాలని తెలిపి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కదిరిబా బురావు ,కె.వి.ప్రకాశరావు, చందుశ్రీనివాస్ (అమెరికా)లను శాలువాలతో సత్కరించి కృతజ్ఞత అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు, కె.వి.ప్రకాశరావు, చందుశ్రీనివాస్ (అమెరికా), గెస్ట్ హౌస్ యజమాని శ్రీరామ్ శ్రీనివాసులు, కె.సత్యం, టి.శ్రీనివాసులు, తిరిపాలు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## సాయిరాం గ్రాండ్ కన్వెన్షన్ హాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం హనుమంతురావు కాలనీలో ప్రముఖ న్యాయవాది జనసేన నాయకుడు బండి రామ్మూర్తి నాయుడు చే స్థాపించిన సాయిరాం గ్రాండ్ కన్వర్షన్ హాల్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మతో బండి రామ్మూర్తి నాయుడు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేతో ఛాయాచిత్రంలో దిగారు.

## అనాలోచితంగా ప్రవేశపెట్టిన బిల్లును రద్దు చేయాలి



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల రూరల్ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన పెన్షనర్స్ బిల్‌కు వ్యతిరేకంగా చీరాల హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులను, పెన్షనర్స్‌లను రోడ్డున పడేసే విధంగా ఈ బిల్ ఉందన్నారు. ఈ బిల్‌కు వ్యతిరేకంగ అనేక పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ చీరాల అధ్యక్షులు పి.జగన్మోహనరావ్, కె.మార్క్, పోస్ట్ మాస్టర్ నాగేశ్వరావు టీ.జగన్మోహనరావ్, మస్తాన్ వలి, దేవసహాయం, శ్రీధర్ సాంబశివరావు, జి.శేఖర్ రావ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ కాన్పులను ప్రోత్సహించాలి: వాహిలా చౌదరి

అద్దంకి, మేజర్‌న్యూస్: సాధారణ కాన్పులను ప్రోత్సహించాలని డాక్టర్ వాహిలా చౌదరి అన్నారు. పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద మహిళలకు సాధారణ కాన్పులపై అవగాహన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ వాహిలా చౌదరి మాట్లాడుతూ సాధారణ కాన్పుల పట్ల మహిళలలో అవగాహన కల్పించాలని, సాధారణ కాన్పు వలన తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని తెలిపారు.

# పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ దామోదర్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పోలీస్ స్టేషన్లో తనిఖీ నిర్వహించి ఎస్పీ దామోదర్ రికార్డును పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నూతనంగా నిర్మించిన మధ్యలో ఆగిపోయిన పోలీస్ను స్టేషన్ భవనమును ఎస్పీ సందర్శించి ఇప్పటివరకు పూర్తి అయినా పనులను పరిశీలించి మిగిలిన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ నిర్మాణానికి సంబంధించిన ప్లానింగ్‌ను పరిశీలించి, పోలీస్ స్టేషన్ యొక్క నమూనాలో అవసరం మేరకు చేయవలసిన మార్పులను గురించి ఎస్పీ తెలియజేశారు. జిల్లా ఎస్పీ వెంట కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఎస్‌బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, కనిగిరి సీఐ ఖాజావలి, కనిగిరి హనుమంతుని పాడు ఎస్సై మాధవరావు కాంట్రాక్టర్ రవీంద్రారెడ్డి, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఉడుముల సుబ్బారెడ్డి మురహరి నరసయ్య, కత్తి తిరుపాలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శుక్రవారం ఉదయం 11గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరుగునని ఎంపిడిఒ యల్.బ్రహ్మయ్య తెలిపారు. శుక్రవారం జరగనున్న మండల సమావేశానికైనా మండలంలోని సర్పంచులు,పూర్తిస్థాయిలో హాజరై మండలంలో గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రజా సమస్యలను ప్రస్తావించడం జరుగుతుందా లేక మొక్కుబడిగా సమావేశం నిర్వాహణ అని పలువురు మండల ప్రజలు గుసగుసలాడుతున్నారు. అంతేకాకుండా గ్రామాల్లో ప్రధానంగా పారిశుద్ధ్య నిర్వాహణ సక్రమంగా లేదని వైద్యఆరోగ్యశాఖ ప్రజలకు ఆరోగ్యపరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పించకపోవడం ఉపాధిహామీ పథకం పనులు పూర్తిస్థాయిలో గ్రామాల్లో పనులు చేపట్టక పోవడం, సచివాలయ సిబ్బంది విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం ముఖ్యంగా తాగునీటి వసతులపై ప్రత్యేక దృష్టి సారించి తగు నిర్ణయం తీసుకునేలా సర్పంచులు, ఎంపిటిసిలు సమావేశంలో ప్రస్తావించి మండల అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి మండల సమావేశం దృష్టిపెట్టాలని పలువురు కోరుకుంటున్నారు.

# అయిదేళ్లు నిండిన ప్రతి బిడ్డను పాఠశాలలో చేర్పించాలి




అద్దంకి, మేజర్‌న్యూస్: ఐదు సంవత్సరాలు నిండిన ప్రతి బిడ్డను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని మండల పరిషత్ ప్రాథమిక ఎస్సీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మాయపాలెం గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక ఎస్సీ పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులందరూ తమ హాబిటేషన్ పరిధిలోని గృహలను సందర్శించి ఐదు సంవత్సరాలు నిండిన ప్రతి బిడ్డను తమ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని వారి తల్లిదండ్రుల తోటి మాట్లాడటం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో జరిగే బోధన గురించి వారికి వివరించి ప్రైవేటు పాఠశాల విద్య బోధన కన్నా తమ పాఠశాలలో విద్యాబోధన బాగుంటుందని ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల యొక్క సామర్థ్యాలను వారికి వివరించి విద్యార్థులను పాఠశాలలో చేర్పించాలని కోరడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ పైన పెడుతున్న ఖర్చు గురించి మరియు ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పుస్తకాలను మరియు యూనిఫాం, బూట్లు, తల్లికి వందనం కింద జూన్ లో 15000 రూపాయలను ప్రతి విద్యార్థికి ఇవ్వడం గురించి విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది. ఈరోజు జరిగిన హ్యాబిటేషన్ గృహ దర్శనల్లో భాగంగా నలుగురు విద్యార్థుల తల్లిదండ్రులతో అడ్మిషన్ ఫామ్స్ ను పూర్తి చేయించడం జరిగినది.కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సిఆర్పి రమేష్ పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారుల్లో ఆనందం నింపాలి: ఎస్పీ



కొండేపి, మేజర్‌న్యూస్: కొండేపి పోలీస్ స్టేషన్‌ను గురువారం ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ సందర్శించారు పోలీస్ స్టేషన్ పరిసరాలను స్టేషన్ గదులను చూసి సంతృప్తి చెందారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు పోలీస్ స్టేషన్‌లో పెండింగ్ లో ఉన్నటువంటి కేసుల వివరాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఉన్నటువంటి విలేజ్ పోలీసులు ప్రజలకు ప్రస్తుతం జరిగేటువంటి నేరాలపై ఏ విధంగా అవగాహన పరచాలో సలహాలు సూచనలు ఇవ్వటం జరిగిందన్నారు. గ్రామాల్లో పేకాట గంజాయి మద్యం మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు అయితే సంబంధిత పోలీస్ స్టేషన్‌కి సమాచారం తెలియజే యాలని అంతకుముందుగా పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మహిళ పోలీసులకు హెల్మెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్, కొండేపి సీఐ సోమశేఖర్, కొండేపి ఎస్సై ప్రేమ్ కుమార్, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పవర్ ఆఫీస్ అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన కమీషనర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరపాలక సంస్థ కమీషనర్ తమ కార్యాలయం ఇంజనీరింగ్, శానిటరీ సిబ్బందితో కలిసి పవర్ ఆఫీస్ అన్న క్యాంటీన్‌ను గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్న క్యాంటీన్ నందు గురువారం అల్పాహారంలో భాగంగా ప్రజలకు అందచేయబడుతున్న ఇడ్లీ, పూరిలను టోకెన్లు తీసుకొని సిబ్బందితో కలిసి తినటం జరిగినది. కమీషనర్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌ల నందు ప్రజలకు నాణ్యమైన ఆహారం అందచేయబడుతోందో లేదో తెలుసుకోవటానికి కార్యాలయం సిబ్బందితో కలిసి అల్పాహారం తీసుకోవటం జరిగింది అని ఇడ్లీ, పూరీలు బాగున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వర రావుతో పాటు, ట్రాఫిక్ సిఐ పాండురంగారావు, నగరపాలక సంస్థ యంఇ చంద్రయ్య, డిఇ అనిల్, ఎఇ చంద్ర శేఖర్, ఇంచార్జ్ ఎఇలు సాయిరాం, నాగార్జునలు, సర్వేయర్, శానిటరీ ఇన్స్పెక్టర్ బాబ్జీ, మిరియం శ్రీను, అల్పాహారం తీసుకొన్నారు.



## అక్రమ బియ్యం రవాణాను అడ్డుకున్న సబ్ కలెక్టర్ త్రివినాగ్

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని వై.జంక్షన్ వద్ద అక్రమ రేషన్ బియ్యం రవాణాను మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ అడ్డుకున్నారు. రేషన్ బియ్యాన్ని శుద్ధి చేసి వేరే ప్రాంతానికి తరలిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. లారీని సీజ్ చేయడంతో పాటు లారీలో ఉన్న 650 బస్తాల రేషన్ బియ్యాన్ని కంభంలోని ప్రభుత్వ గోదాములకు తరలించాలని సబ్ కలెక్టర్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

## అదనపు కార్యక్రమ అధికారిగా బాధ్యతలు చేపట్టిన గణపతి



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని ఏపీవోగా బాధ్యతలు నిర్వహించిన సుభాషిని బదిలీపై పొన్నూరు వెళ్ళగా పొన్నూరు ఏపీఒ గా విధులు నిర్వహిస్తున్న పి గణపతి సాధారణ బదిలీపై పిట్టలవానిపాలెం మండల అదనపు కార్యక్రమ అధికారిగా బాధ్యతలు చేపట్టారు వీరికి పలువురు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఏజిపిగా గొట్టిపాటి వెంకటేశ్వరరావు



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లెలో గల సివిల్ కోర్టు లందు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు గా నియమితులైన సీనియర్ న్యాయవాది గొట్టిపాటి వెంకటే శ్వర రావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. రేపల్లె మండలం కారుమూరు గ్రామానికి చెందిన వెంకటేశ్వరరావు 2006. నుంచి న్యాయవాదిగా రేపల్లె బార్ అసోసియేషన్ నందు ప్రాక్టీస్ చేస్తున్నారు. ఏజీపీగా నియమితులైన వెంకటేశ్వరరావును రేపల్లె బార్ అసోసియేషన్ న్యాయవాదులు, న్యాయవాద గుమస్తాలు అభినందించారు.

## నేడు అద్దంకిలో పర్యటించనున్న మంత్రి గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్: విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం ఉదయం అద్దంకి పట్టణంలో పర్యటించనున్నారు. ఉదయం 9:30 గంటలకు శ్రీ ప్రకాశం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల వద్ద సైకిల్ పంపిణీ, 10:30 కి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొంటారని మున్సిపల్ కమిషనర్ రవీంద్ర తెలిపారు.

## మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ



రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణంలో పారిశుధ్య మెరుగుదలకు కార్మికుల కృషి అభినందనీయమని మునిసిపల్ చైర్ పర్సన్ కట్టా మంగ అన్నారు.పురపాలక సంఘం లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ పారిశుధ్య పనివారలకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ కె.సాంబశివరావు మాట్లాడుతూ అవుట్ సోర్సింగ్ పనివారలకు బట్టలు ఇవ్వటం అన్ని మున్సిపాలిటీలలో కన్నా రేపల్లె ముందు ఉన్నదని అదే విధంగా పారిశుధ్య కార్మికులకు ఇవ్వవలసిన అన్ని రకాల పనిముట్లు సకాలంలో అందిస్తున్నందున పారిశుధ్యం పట్ల శ్రద్ధ చూపాలని అన్నారు.ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్లు టి. కాశీ విశ్వనాధ గుప్త, జి. ప్రశాంత్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఏ. రామచంద్రరావు, కె. సుబ్బారావు, సురేంద్ర, శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## ఏపిమెడికల్ కౌన్సిల్ మెంబర్ స్వర్ణగీతకు శుభాకాంక్షలు తెలిపిన జిలాని భాష



పొదిలి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ మెంబర్ గా ప్రమాణస్వీకారం చేసిన డాక్టర్ స్వర్ణ గీతను గురువారం స్థానిక గీతా నర్సింగ్ హోమ్ లో మాజీ ఉపసర్పంచ్, మాజీ పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ జిలాని భాష మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి, బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు.

## ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులైన షబ్బీర్‌ను సన్మానించిన కరీముల్లా బేగ్



పొదిలి, మేజర్ న్యూస్: స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులైన షేక్ షబ్బీర్ ను గురువారం ఆయన కార్యాలయంలో పొదిలి హబీబుల్లా బేగ్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కరిముల్లా బేగ్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం షబ్బీర్‌కు పూలమాల, శాలువాతో సన్మానించి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రభుత్వ న్యాయవాదిగా మెరుగైన సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ముల్లా మదర్ వలి, ముల్లా ఇబ్రహీం, హబీబుల్లా బేగ్ సేవా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి విరాళం



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి పట్టణానికి చెందిన రాచగుండ్ల మోహన్ (సామిల్) 50 వేలు విరాళాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి గురువారం అందజేశారు. ప్రభుత్వాసుపత్రిలో పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు విరాళం అందించిన దాత మోహన్‌ను ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, ఎల్‌వీఆర్, అంజి నాయుడు తదితరులు ఉన్నారు.

## గుండెపోటుతో పాస్టర్ మృతి



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: గుండెపోటుతో పాస్టర్ మృతి చెందిన ఘటన పుల్లల చెరువు మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం పుల్లల చెరువు మండలం ఎస్సీ పాలెం నికి చెందిన వేము మాణిఖ్యరావు గురువారం గుండె పోటుతో మృతి చెందాడు. పాస్టర్ మాణిక్యరావుకు గురువారం ఉదయం గుండెలో నొప్పి రావడంతో ఆర్‌ఎంపి డాక్టర్ దగ్గరకి తీసుకెళ్లగా, పరిస్థితి విషమంగా ఉందని ఆర్‌ఎంపి చెప్పడంతో హుటహుటిన వినుకొండలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు.

# ఎస్పీకి టిడిపి నేతల సన్మానం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్ కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల పోలీస్ స్టేషన్ తనిఖీలు భాగంగా గురువారం ఉదయం 9 గంటలకు వెలిగండ్ల పోలీస్ స్టేషన్‌కు రావడం జరిగింది. వారిని ప్రముఖ పారిశ్రామికవేత్త టీడీపీ సీనియర్ నాయకులు శ్యామల కాశిరెడ్డి టిడిపి మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గోన ప్రతాప్ కుమార్, టిడిపి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు కసునూరి మౌలాలి, టిడిపి రైతు నియోజకవర్గ అధ్యక్షులు ఇంద్ర గోపాల్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి యద్దనపూడి సాల్మన్ రాజు, టిడిపి సీనియర్ నాయకులు విలేకర్ చిట్టి నరసింహ వీరి ఆధ్వర్యంలో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌ని శాలువా, పూలగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఎంపిటీసీ చిలకల వెంకటేశ్వర్‌రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కేసరి రమణ రెడ్డి, బొబ్బ తిరుపతిరెడ్డి, టిడిపి మండల అధికార ప్రతినిధి సంపతి రాజగోపాల్ యాదవ్, సర్పంచ్ బొబ్బ రమణారెడ్డి, మండల రైతు అధ్యక్షులు మీనిగా కాశయ్య బద్రి అంకిరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రైస్తవుల నిరసన, శాంతియుత ర్యాలీ




గిద్దలూరు, మేజర్‌న్యూస్: పాస్టర్ ప్రవీణ్ పగడాల మార్చి 24వ తేదీన రాజమండ్రి దగ్గర కొంతమూరు రోడ్డు సమీపంలో అనుమానాస్పదంగా మృతి చెందినందున గిద్దలూరు క్రైస్తవ జేఏసీ వారు శాంతియుత ర్యాలీ ఆర్టీసీ బస్టాండ్ నుండి వైయస్సార్ సెంటర్, పొట్టి శ్రీరాములు సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్, కుమ్మరం కట్ట, రైల్వే స్టేషన్ మీదుగా యమ్ఆర్ఓ కార్యాలయానికి చేరి ప్రవీణ్ పగడాల మరణంపై ఉన్నత స్థాయిలో పారదర్శకంగా విచారణ జరిపించాలని, క్రైస్తవులకు పాస్టర్లకు క్రైస్తవ వ్యతిరేక శక్తుల నుండి రక్షణ కల్పించాలని మతవిద్వేషకులను శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఎమ్మార్వోకి మెమోరాండం సమర్పించారు. పాస్టర్ పి.ఎపఫ్రారావు, జి.సామ్యూల్ నారాయణ, జి.జాషువా, జి.కరుణ, బి.ఫిలిప్, చంద్రశేఖర్, ఏసు రత్నం, మోజేష్, బి.కుమార్, టి.ఇమ్మానుయేల్, వేదనాయక్, జి.దానియేలు, డి.అబ్రహం, కే.దానియేలు, కొమరోలు, రాచర్ల మండలాల నుండి అనేక మంది దైవజనులు వేలాదిమంది క్రైస్తవులు పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ర్యాలీశాంతియుతంగా జరగడానికి సహకరించిన పోలీస్ డిపార్ట్మెంట్ వారికి మీడియా వారికి కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

# భూమిపూజకు హాజరైన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు

**నేడు ఎమ్మెల్యే ఉగ్ర నేతృత్వంలో ప్రజాదర్బార్**





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: బుధవారం నియోజకవర్గ పరిధిలోని పి.సి.పల్లె మండలం దివాకర పురం సమీపంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రవిద్యాశాఖ, ఐటిశాఖ మంత్రి, టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి, యువనేత నారాలోకేష్ చేతుల మీదుగా జరిగిన భూమిపూజ కార్యక్రమంలో మండలం నుండి పాల్గొన్న ప్రజాప్రతినిధులు తెలుగు దేశం జనసేన బిజెపి కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులకు మహిళా సోదరీమణులకు ప్రతిఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, పలువురు నాయకులు అన్నారు.

గురువారం స్థానికంగా మాట్లాడుతూ బయోగ్యాస్ ప్లాంట్ ప్రారంభానికి మండలం నుండి తరలివచ్చిన వేలాదిమందికి ప్రత్యేక ధన్య వాదాలు తెలుపుతున్నట్లు అదేవిధంగా నేడు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో కనిగిరి శాసనసభ్యులు, నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు మండలంలోని ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేయాలని సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు మండల ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బొమ్మనబోయిన వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, నాయకులు తెలిపారు.

# అయ్యలూరివారిపల్లెలో లక్ష్మీగణపతి ఉత్సవాలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యలూరివారిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన లక్ష్మీగణపతి దేవస్థానం విగ్రహ ప్రతిష్ఠ మండల పూజల ఉత్సవాలు ఈనెల 4,5 తేదీలు శుక్ర, శనివారాల్లో అత్యంత వైభవంగా నిర్వహించబడునని గ్రామసర్పంచ్ ముత్యాల భారతి నారాయణరెడ్డి, గ్రామ పెద్దలు, దేవస్థానం కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం గణపతిపూజ, పుణ్యాహవచనం, వాస్తు హోమపూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేస్తారని అదేవిధంగా శనివారం ఉదయం కలశస్థాపన, లక్ష్మీగణపతి దేవతలకు పంచామృత అభిషేకం, కళాహోమం తదుపరి పూర్ణాహుతి కార్యక్రమం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించి సాయంత్రం లక్ష్మీగణపతి ఉత్సవమూర్తుల గ్రామోత్సవం తదుపరి వసంతోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించ బడునని మండల ప్రజలు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించగలరని దేవస్థానం నిర్వా హకులు తెలిపారు.

## ఏడుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్, నగదు స్వాధీనం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని అక్కయపాలెం చివర ప్రాంతంలో పేకాటాడు 7మంది వ్యక్తు లను వేటపాలెం ఎస్ఐ ఎం. వెంకటేశ్వర్లు అరెస్టు చేయడం జరిగింది. వారి వద్ద సుమారు రూ.17,080లు నగదును స్వాధీన పరుచుకున్నట్లు తెలియచేశారు. జూదం చట్టరీత్యా నేరమని దానికి శిక్ష తప్పదని ఈ సందర్భంగా అన్నారు.



## విద్యతో పాటు వృత్తి విద్యలో నైపుణ్యం అవసరం

### బాయ్స్ హైస్కూల్ ప్రిన్సిపల్ బారెడ్డి అనురాధ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు విద్యార్థులకు సాధారణ విద్యతో పాటు వృత్తి విద్యలో నైపుణ్యం అవసరం అని గిద్దలూరు బాయ్స్ హైస్కూల్ ప్రిన్సిపల్ బారెడ్డి అనురాధ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో, 10వతరగతి, ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులకు వృత్తి విద్య కోర్సులలో భాగంగా బ్యాంకింగ్, రిటైల్ నిర్వహిస్తున్నామని తెలిపారు. గురువారం ఇంటర్న్షిప్ కోసం స్థానిక ది ప్రకాశం జిల్లా కో ఆపరేటివ్ బ్యాంకుకి వెళ్ళటం జరిగింది. కంప్యూటర్ వినియోగం ద్వారా ఆర్థిక లావాదేవీలు, వినియోగదారుల జాగ్రతలు బ్యాంకు మేనేజర్ సిబ్బంది వివరించారు. బ్యాంకింగ్ విద్యార్థులను తీసుకెళ్లటం జరిగింది. ఇటువంటి కార్యక్రమాల పట్ల విద్యార్థులలో నైపుణ్యం పెంపొందిస్తుందని సంతృప్తి వ్యక్తపరచడం జరిగింది. ఈ కార్యమానికి వృత్తి విద్య అధ్యాపకులు చంద్ర శేఖర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభలో సమస్యలను పరిష్కరిస్తాం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు సచివాలయం-1లో తహశీల్దార్ టీ.శ్రీనివాసులు అధ్యక్షతన గురువారం గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తెస్తే త్వరితగతిన పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా తహశీల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్, వీఆర్వో పీరయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ స్వర్ణగీతకు శుభాకాంక్షలు తెలిపిన మహిళా నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ మెంబర్ గా ప్రమాణస్వీకారం చేసిన డాక్టర్ స్వర్ణ గీతను గురువారం ఆమె నివాసంలో మహిళా నాయకులు వరికూటి శిరీష, ఎర్రంపల్లి కిరణ్ మై మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలవేసి, శాలువ కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మంచి సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు.

# అభివృద్ధి చేసేది కూటమి ప్రభుత్వం మాత్రమే: ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణాన్ని అత్యంత సుందరమైన నగరంగా తీర్చి దిద్దుతాం అని పట్టణ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు అన్నారు. గురువారం టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా వ్యవహరించిన జగన్మోహన్ రెడ్డి రామాయపట్నం పోర్టు ప్రారంభోత్సవ కార్యక్రమంలో కందుకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.26కోట్ల నిధులు మంజూరు చేస్తున్నామని చెప్పి అరకొర నిధులిచ్చి ప్రజలను మోసం చేశారని ఎమ్మెల్యే విమర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఫిబ్రవరి 15 తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం సందర్భంగా కందుకూరు పట్టణానికి విచ్చేసినప్పుడు మున్సిపాలిటీకి 50 కోట్ల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని తెలియజేశారు. పట్టణ అభివృద్ధికి ముందుగా 26కోట్ల రూపాయలు నిధులకు ప్రణాళికలు అంచనాలు తయారు చేయాలన్నారు.. దానిలో భాగంగా అన్ని వార్డుల్లో మౌలిక వసతులు కల్పనలో భాగంగా 25 కిలోమీటర్ల మేర రోడ్లు 14 కిలోమీటర్ల మేర డ్రైన్‌లకు నిధులు అవసరమవుతాయని పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నుడా విసి సూర్యతేజ, మున్సిపల్ అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో చర్చించామ న్నారు. పట్టణ ప్రజలు అందరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న వాణిజ్య సముదా యాలు, గృహాల యజమానులు మున్సి పాలిటీ నిబంధనల మేరకే నిర్మాణాలు చేయాలని అలా కాకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే సూచించడం జరిగింది. ఎవరైనా మున్సిపాలిటీ నిబంధన లకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టి తన పేరు కానీ, పార్టీ పేరు కానీ వాడుకొని వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అమృత్ 2.0 పథకంకు కందుకూరు మున్సిపాలిటీ ఎంపికైందని, దానిలో భాగంగా త్వరలో 49 కోట్ల రూపాయల నిధులు కేటాయించబడతాయని, ఆ నిధులతో పట్టణంలో మౌలిక వసతులు కల్పనకు, కుంటల సుందరీకరణ, ప్రతి ఇంటికి తాగునీరు అందించేందుకు వినియోగిస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ప్రారంభించిన ఎం.ఆర్.ఎఫ్ మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ ప్లాంట్‌లో అత్యధిక టెక్నాలజీ ద్వారా రోజుకు 30టన్నుల చెత్తను ప్రాసెసింగ్ చేసే మిషన్ ను త్వరలో ఏర్పాటు చేసి ఏ రోజు చెత్తను ఆరోజు ప్రాసెసింగ్ చేసే విధంగా ప్రణాళికలు రూపొందించడం జరిగిందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీఅధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు పట్టణ మాజీ టిడిపి అధ్యక్షులు పిడికిటి వెంకటే శ్వర్లు, కంద్రా మాల్యాద్రి, ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఉన్నం వీరాస్వామి పార్టీ నాయకులు చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, గోచిపాతల మోషే, రెబ్బవరపు మాల్యాద్రి, షేక్ సలాం పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు క్రీడాకారులు ఎంపిక




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈ నెల 11వ తేదీ నుండి 13వ తేదీ వరకు ఎన్టీఆర్ జిల్లా గుడివాడలో జరగబోయే రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు గురువారం ఒంగోలులోని భారత జాతీయ వ్యాయామ కళాశాలలో జిల్లా స్థాయి ఎంపిక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఎస్‌డిఓ రాజరాజేశ్వరి, ప్రకాశం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కుర్ర భాస్కరరావు, ప్రకాశం జిల్లా అసోసియేషన్ సెక్రెటరీ జి. భక్తధ్రువుడు, ప్రకాశం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై. రమేష్, ప్రకాశం జిల్లా ప్రకాశం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జి. పవన్ కుమార్, జాయింట్ సెక్రెటరీ సిహెచ్ మల్లికార్జునరావు, వి. రాఘవరావు, క్రైమ్ బ్రాంచ్ సాయి, అనిల్, పిటి అశోక్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సుమారు 150 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా ప్రకాశం జిల్లాకు ఎన్నో పథకాలు తేవాలని కోరుకుంటూ క్రీడాకారులను అభినందించారాని ప్రకాశం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సెక్రెటరీ జి. భక్త ధ్రువుడు తెలిపారు.

## టిడిపి సభ్యత్వ కార్డులు పంపిణీ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం సభ్యత్వం తీసుకున్న ప్రతికార్యకర్తకు అన్నివిధాలా భరోసా ఉంటున్నట్లు సి.ఎస్.పురం పట్టణ టిడిపి అధ్యక్షుడు తోటవెంకటరావు(చిన్నా) అన్నారు. మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణంలో ఇటీవల టిడిపి సభ్యత్వ నమోదు చేసుకున్న పలువురు కార్యకర్తలకు సభ్యత్వకార్డులు ఇంటింటికి తిరిగి అందజేశారు. ఈ సందర్భంగా తోటచిన్నా మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు ప్రమాదభీమా కల్పిస్తున్నట్లు అంతేకాకుండా ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు అదేవిధంగా టిడిపి అధిష్ఠానం సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలను ప్రత్యేకంగా గుర్తించి అన్నివిధాలా ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌పురం పంచాయతీ ఉపసర్పంచ్ పాములపాటి నరసయ్య, పట్టణ అధ్యక్షుడు తోట చిన్నా, నాయకులు మిల్లు శ్రీను, రాయని వెంకటేశ్వర్లు, పలువురు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలసిన యువ నాయకులు రఘురాం



పొదిలి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గం పిసిపల్లి మండలం దివాకరపురంలో రిలయన్స్ సంస్థ కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంటు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ను మాదాల వారి పాలెం టిడిపి యువ నాయకులు జానా రఘురాం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ ప్లాంట్ల ద్వారా గ్రామీణ యువతకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. అలాగే రైతులకు ఉపాధి,ఆదాయం లభించనుందన్నారు.

## ఏపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ స్వర్ణగీతకు శుభాకాంక్షలు తెలిపిన గౌస్ బాషా



పొదిలి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ మెంబర్‌గా ప్రమాణస్వీకారం చేసిన డాక్టర్ స్వర్ణ గీతను గురువారం స్థానిక గీతా నర్సింగ్ హోమ్‌లో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి, బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు.





## పెన్షనర్లను వర్గీకరిస్తూ ప్రవేశపెట్టిన ఆర్థిక బిల్లును వెంటనే విరమించాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెన్షన్ బిల్లు వ్యతిరేకంగా పెన్షనర్ల అసోసియేషన్లు ఆందోళన చేపట్టింది. గురువారం దేశవ్యాప్త ఆందోళనల్లో భాగంగా ఒంగోలులోని పెన్షనర్లు నిరసన చేపట్టారు. ప్రస్తుతం పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులు కేంద్ర ప్రభుత్వ పెన్షన్ పొందుతున్న నిబంధనలను సవరించేందుకు లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లుతో దేశవ్యాప్తంగా పెన్షనర్లు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఈ బిల్లులో సవరించిన ప్రయోజనాలు కేవలం కొత్త నిబంధనలు అమలులోకి వచ్చిన తర్వాత రిటైర్ అయ్యే వారికి మాత్రమే వర్తిస్తాయి. పెన్షనర్లను వర్గీకరిస్తూ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఆర్థిక బిల్లును వెంటనే విరమించాలి, 2017 నుంచి పెండింగ్‌లో ఉన్న పెన్షన్ రివిజన్‌ను తక్షణమే అమలు చేయాలని నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లానుంచి ఏఐబిఎస్ఎన్ఎల్‌పిడబ్ల్యుఏ అసోషియేషన్ చీఫ్ అడ్వైసర్ కె. అంజయ్య, ప్రెసిడెంట్ ఆర్. నాగేశ్వర రావు, ఎన్. వెంకటరావు, ఎన్. వెంకటయ్య, పి. బాల సుబ్రహ్మణ్యం, ఆరోగ్యం, కెవి రమణయ్య, జే సిహెచ్ ఎల్లమంద, ఎస్ఎన్ఈపిడబ్ల్యుఏ సెక్రటరీ ఐ. శ్రీనివాసరావు, వో.వి సుబ్బారావు, ఎన్ఎఫ్‌టిఈ జిల్లా కార్యదర్శి ఎస్. అబ్దుల్ రౌఫ్, ఉమా మహేశ్వరరావు, పాటు పెద్ద సంఖ్యలో పెన్షనర్లు పాల్గొన్నారు.

## బిజెపి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

పొదిలి, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు ఈనెల 6న బిజెపి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయ లక్ష్మి కోరారు.గురువారం స్థానిక బెల్లంకొండ నగర్ లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ గ్రామస్థాయి నుండి బలోపేతం చేసేందుకు అందరూ సమిష్టిగా కష్టపడి పని చేయాలన్నారు. అనంతరం బిజెపి పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరిన యువకుడు షేక్ మహమ్మద్ కు పార్టీ కండువా వేసి సాధారణంగా పార్టీలోనికి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దోర్నాల రమణారెడ్డి, టౌన్ అధ్యక్షుడు యుద్ధం మహేష్, సూరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పువ్వాడ నారాయణ, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, మాకినేని ప్రతాప సింహా, పువ్వాడ నారాయణ, వెంకట్, ప్రధాన కార్యదర్శి ఖదర్ భాష, షేక్ రఫీ, బాషా. అంజి తదితరులు పాల్గొన్నారు







## సేవా మూర్తులకు ఉగాది పురస్కారాలు

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల మదర్ సర్వీస్ సొసైటి, ఆలమూరి చారిటబుల్ ట్రస్టు, చీరాల వారి ఆధ్వర్యంలో విశ్వావసునామ తెలుగు ఉగాది వేడుకలు చీరాలలోని మహిళా మండలి ప్రాంగణములో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగాది ప్రత్యేకతను తెలియజేసే కవి సమ్మేళనము మరియు ఉగాది పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న చీరాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ యం.శ్రీనివాసరావు చేతులమీదగా ఉగాది పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో సుబ్బారావు, రాజు శ్రీనివాసరెడ్డి, బత్తుల బ్రహ్మారెడ్డి, అబ్రహం బ్లెస్సీ, సజ్జా అబ్రహం బ్లెస్సీ, వడలి రాధాకృష్ణ, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు గొనెళ్ళ శేష వరలక్ష్మి, పవని భానుచంద్రమూర్తి, ఆలమూరి నాగేశ్వరరావు, మున్నంగి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కదిరి బాబురావును కలసిన నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావును మండలానికి పలువురు నాయకులు అభిమానులు కలిశారు. గురువారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ ప్రాంతంలో మండలానికి చెందిన ప్రముఖ నాయకులు శ్రీరామ్ శ్రీనివాసులు నూతనంగా రాయల్ స్టేషన్ హోటల్ రెసిడెన్సీ ప్రారంభం సందర్భంగా వచ్చిన కదిరి బాబురావు, కె.వి.ప్రకాశరావులను పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మాజీఎమ్మెల్యే కదిరి బాబురావు, కె.వి.ప్రకాశరావు, చందు శ్రీనివాస్(అమెరికా), మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, మండల వైసిపి అధ్యక్షుడు పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, తులాబందుల శ్రీనివాసులు, సర్పంచ్ రాధాకృష్ణారెడ్డి, కటకం సత్యం, బసివి శేఖర్, తిరిపాలు, బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు.

## పాలకులే పర్యావరణ విధ్వంసకులైతే ఎలా?



ఒంగోలు, మేజర్‌న్యూస్: అభివృద్ధి పేరుతో జరుగుతున్న పర్యావరణ, ప్రకృతి విధ్వంసాన్ని పాలకులు ఆపి వేయాలని పర్యావరణ పరిరక్షణ సంస్థ చైర్మన్ జి.వీరభద్రాచారి తెలంగాణా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం ఒంగోలులోని సంస్థ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన భూముల్లో కమర్షియల్ లే ఔట్స్ కోసం నాలుగు వందల ఎకరాలను చదును చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావడం దురదృష్టకరమని అభిప్రాయ పడ్డారు. 1975లో యూనివర్సిటీ ప్రయోజనాలకోసం మాత్రమే కేటాయించిన భూమిని ఇలా వ్యాపారాత్మక ప్రయోజనాలకు వినియోగించడం సరికాదన్నారు. అంతేకాక నాలుగువందల ఎకరాల్లోని లక్షలాది చెట్లు,వన్య ప్రాణులు కనుమరుగై జీవ వైవిధ్యానికి గొడ్డలి పెట్టు అవుతుందన్నారు. పెరుగుతున్న జనాభాకు తరుగుతున్న వృక్ష సంపదతో వాతావరణ అసమ తుల్యత ఏర్పడి ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం, పాలకులే పర్యావరణ విధ్వంశకులుగా మారివాళ్ల చట్టాన్ని ఉల్లా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే హెచ్.సి.యూలో పర్యావరణ విధ్వంసం నిలిపివేయాలని వీర భద్రాచారి డిమాండ్ చేశారు.

# కామ్రేడ్ జేబి శ్రీధర్ సంస్మరణ సభకు ఆహ్వానం



బాపట్ల, మేజర్‌న్యూస్ : ఉమ్మడి గుంటూరు, ఉమ్మడి ప్రకాశం జిల్లాల్లో భారత కమ్యూనిస్టు పార్టీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అభివృద్ధికి పేద ప్రజల అభ్యున్నతికి అహోరాత్రులు పనిచేసిన నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో ప్రజా ఉద్యమకారుడిగా పేరు తెచ్చుకున్న అమరజీవి కామ్రేడ్ సీపీఐ జేబీ శ్రీధర్ సంస్మరణ సభ శనివారం బాపట్ల అంబేద్కర్ భవన్ లో జరుగుతుందని సీపీఐ నాయకులు ప్రజాసంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ కోరారు. బాపట్లలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో సింగరకొండ మాట్లాడుతూ బాపట్ల ప్రాంతంలో సీపీఐ పార్టీ పు:న నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ప్రజా ఉద్యమాల నేతగా ఎదిగిన కమ్యూనిస్టు జేబీ శ్రీధర్ గత నెల 23వ తేదీన అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఈ నెల 5వ తేదీన శనివారం బాపట్ల పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో ఉదయం 10 గంటలకు కామ్రేడ్ సీపీఐ శ్రీధర్ సంస్మరణ సభను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ కె.రామకృష్ణ, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి, మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్‌ప్రభాకర్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, బాపూడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జంగాల అజయ్‌కుమార్, సీపీఐ (ఎం)జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సీహెచ్ గంగయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంటా అంజిబాబు, ఎ.పి. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ సిహెచ్. కోటేశ్వరరావు, ఎ.పి. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఆవుల శేఖర్, ఎ.పి. వ్యవసాయ కార్మిక సంఘం డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఆర్.వెంకట్రావు, బి.ఎస్.పి. నియోజకవర్గ కన్వీనర్ గుడె రాజారావు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన శివన్నారాయణ, సి.పి.ఐ. ప్రకాశం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎం.ఎల్. నారాయణ, సి.పి.ఐ. పల్నాడు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మారుతీ వరప్రసాద్, ఎ.ఐ.కె.ఎం.ఎస్. రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ మేకల ప్రసాద్, సమాజ్వాది పార్టీ జిల్లా అధ్యక్షులు మేధా శ్రీనివాసరావు తదితర రాష్ట్ర జిల్లా ప్రముఖులు హాజరుకానున్నట్లు సింగరకొండ తెలిపారు. కామ్రేడ్ జేబీ శ్రీధర్ సంస్మరణ సభకు పార్టీ నాయకులు,ప్రజా సంఘాలు,శ్రేయోభిలాషులు హాజరుకావాలని సింగరకొండ కోరారు.

# వ్యవసాయ వ్యర్థాల నిర్వహణపై అవగాహన



బాపట్ల, మేజర్‌న్యూస్: నేల సజీవంగా ఉంటేనే మొక్కలు ఫలవంతమైన ప్రయోజనాన్ని రైతులకు చేకూరుస్తాయని, నేలను సజీవంగా ఉంచుకోవాలంటే పర్యావరణ సమతుల్యతను కాపాడుకుంటూ వ్యవసాయ వ్యర్థాలను పునర్వినియోగించాలని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా.పి. ప్రసూన రాణి అన్నారు. ఐ.సి.ఏ.ఆర్. ఎస్సీ సబ్ ప్లాన్ లో భాగంగా వ్యవసాయ వ్యర్థాల నిర్వహణపై వ్యవసాయ కళాశాల సేద్య శాస్త్ర విభాగంలో ఏర్పాటుచేయబడిన రైతుల అవగాహన, సందర్శన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ వ్యవసాయ వ్యర్థాల ద్వారా భూసారాన్ని పరిరక్షించుకోవచ్చని, సూక్ష్మ జీవులు, వానపాములను కాపాడుకోవడం ద్వారా మట్టి జీవన ప్రమాణాన్ని పెంపొందింపజేసుకోవచ్చని రైతులకు వివరించారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులను చేపట్టేందుకు ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్వహించే ఇటు వంటి ఎక్సపోజర్ విజిట్లలో రైతులు విస్తృతంగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకోవడం ద్వారా సాంకేతిక పరమైన అభివృద్ధిని సాధించవచ్చన్నారు.కళాశాలలోని వర్మీకంపోస్టు, అజోల్లా, పుట్టగొడుగుల పెంపకం యూనిట్లను సందర్శింపజేసి ఆయా అంశాలపట్ల వారికి అవగాహన కల్పించారు. సేద్య విభాగాధిపతి డా.కె.చంద్రశేఖర్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో కొండుభొట్లవారిపాలెం గ్రామానికి చెందిన 25 మంది రైతులు, మృత్తికా శాస్త్ర విభాగ అసోసియేట్ ప్రొఫెసర్, ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ డా.కె.సుశీల, డా. బి.సురేష్ కుమార్, డా. డి.వి.యస్.అక్షయ్, డా. వై.ఎర్రు నాయుడు డా. బి. మౌనిక, డా.బి.రాజ్యలక్ష్మి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఉపాధ్యాయులకు 12 నెలల వేతనం ఇవ్వాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రైవేటు విద్యా సంస్థలలో పని చేస్తున్న అధ్యాపకులకు 12 నెలల వేతనం చెల్లించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి కె.ఎఫ్.బాబు తెలిపారు. స్థానిక ఎల్‌బిజి భవనం డివైఎఫ్ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కె.ఎఫ్.బాబు మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేటు, కార్పొరేటు విద్యా సంస్థల యాజమాన్యాలు అందులో పని చేస్తున్న అధ్యాపకులతో వెట్టిచాకిరి చేస్పించుకుంటున్నారని అన్నారు. శ్రమకు తగ్గ వేతనం లేక ప్రైవేటు ఉపాధ్యాయులు సతమతం అవుతున్నారు. ప్రైవేట్ ఉపాధ్యాయులకు మాత్రం 10 నెలల వేతనం ఇచ్చి సరిపెడుతున్నారని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు ర్యాంకులు రావాలన్న, స్కూల్స్, కాలేజీలలో అడ్మిషన్లు పెరగాలన్న కీలక భూమిక అందులో పని చేస్తున్న సిబ్బందిదే అన్నారు. కనీస సౌకర్యాలకు నోచకోని జీవితాలు ప్రైవేటు విద్యా సంస్థల పనిచేస్తున్న ఉపాధ్యాయులుది అన్నారు. వారి సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర అధ్యక్షులు పి.కిరణ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్సిడి సర్వే పై సమీక్ష సమావేశం

బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డి ఎం అండ్ హెచ్ ఓ చాంబర్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ ఆధ్వర్యంలో చీరాల, బాపట్ల అర్బన్ పిహెచ్సి వైద్యాధికారులకు ఎన్సిడి సర్వే పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ ఎస్ విజయమ్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ 100% క్వాలిటీ సర్వే నిర్వహించాలని, సర్వే చేయు విధానము గురించి తెలియజేశారు. ఎన్ సి డి సర్వే గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, ఎండలు పెరుగుతున్న కారణంగా ప్రతి పి హెచ్ సి లోను, సచివాలయంలోనూ ఓఆర్ఎస్ కార్నర్ పెట్టాలని ఎండ దెబ్బకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, ఓఆర్ఎస్ తయారు చేసుకునే విధానం గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు.ఈ సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్ లు అర్బన్ పి హెచ్ సి వైద్యాధికారులు పాల్గొన్నారు.

## వర్మీకంపోస్ట్ తయారీ పద్ధతిలో రైతులకు మెలకువలపై శిక్షణ



బాపట్ల మేజర్ న్యూస్: పంట వ్యర్థాలు, కిచెన్ వ్యర్థాలను నిరుపయోగంగా భావించవలసిన అవసరం లేదని వాటి నుండి వానపాముల ద్వారా పంట ఎరువును తయారు చేసుకోవచ్చని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూన రాణి అన్నారు. ఐ.సి.ఏ.ఆర్. ఎస్సీ సబ్ ప్లాన్ లో భాగంగా మృత్తిక శాస్త్ర విభాగం నిర్వహించిన వర్మి కంపోస్ట్ తయారీ పద్ధతిలో మెలకువలు, ప్రయోజనాలు అను అంశంపై కళాశాలలో రైతులకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ వర్మీ కంపోస్ట్ వాడకం వలన భూమికి జరిగే ఉపయోగాలను వివరించారు. వర్మీ కంపోస్ట్ తయారీ విధానాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ ఎం. లత, డాక్టర్ కే. సుశీల, డాక్టర్ కె. హేమ, కొండుబొట్లపాలెం గ్రామానికి చెందిన 25 మంది ఎస్సీ మరియు ఎస్టి రైతులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల బోర్డు మున్సిపల్ హై స్కూల్ పూర్వ విద్యార్థిని విద్యార్థుల కార్యవర్గ శాశ్వత కమిటీ సభ్యులు, పూర్వ విద్యార్థుల సమా వేశం గురువారం మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో అధ్యక్షులు విన్నకోట సత్య ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. 75,76 సంవత్సరాల పూర్వ విద్యార్థుల వార్షికోత్సవ సభ ఆహ్వాన పత్రిక విడుదల చేశారు. తదుపరి 07.04.2025 న తదుపరి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి కొలగాని సత్యనారాయణ, తోట రామాంజనేయులు, ఎస్ బి వి తిలక్, గంటా శంకర్రావు, ఖాజా ఖాన్, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, చిలకమర్తి శ్రీరామ శర్మ, తదితరులు పాల్గొన్నారు.